RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 02 ఏప్రిల్ 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:255




# లోక్‌సభలో అమరావతి బిల్లు ఆమోదం

వార్తా 2 లో

## సాగర్ రింగు రోడ్డు వద్ద ఆటో డ్రైవర్లు ఆందోళన



హైదరాబాద్ సాగర్ రింగ్ రోడ్డులో ఆటో డ్రైవర్లు అందోళనకు దిగారు. గంటల తరబడి వేచి ఉన్నా గ్యాస్ లభించడం లేదని నిరసన వ్యక్తం చేసారు. ఎల్పీజీ గ్యాస్ కొరతను నిరసిస్తూ హైవేపై ఆటోలను అడ్డంగా నిలిపివేసారు. దాంతో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేసారు.

## - కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల





- రైతుల ఫార్మర్ రిజిస్ట్రీ లో 112 శాతం అచీవ్ మెంట్ తో రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో ఉందని కేంద్ర మంత్రికి తెలిపిన మంత్రి తుమ్మల- రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్- వచ్చే మూడు నెలలలో పాస్ బుక్ రిజిస్ట్రేషన్ కూడా పూర్తిచేస్తామని తెలిపిన మంత్రి తుమ్మల- రాష్ట్రంలో యూరియా లభ్యత మరియు యూరియా యాప్ అమలు విధానం గురించి కేంద్ర మంత్రికి వివరించిన మంత్రి తుమ్మల - ఈ ఖరీఫ్‌లోకేంద్రకేటాయింపులకు అనుగుణంగా రాష్ట్రానికి సమయానికి యూరియా సరఫరా చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

## వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలి.

### జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చూడాలి.

### గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క

ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 1 ములుగుబుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో



కలిసి త్రాగు, సాగు నీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, గుత్తికోయ ప్రాంతాలలో ప్రత్యేక ప్రణాళికల చేతి పంపు, ట్రాక్టర్ ట్యాంక్ ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని పేర్కొన్నారు.ప్రతి గ్రామపంచాయతీలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు.యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చూడాలని లబ్ధిదారులతో



సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని నిర్మాణాలలో వేగం పెంచేలా చూడాలని, మంజూరు అయిన ఇండ్ల లబ్ధిదారులు ఇప్పటివరకు గ్రౌండింగ్ చేయకపోతే దానికి గల కారణాలు సేకరించి లబ్ధిదారులు మహిళ సంఘం లో ఉంటే వారికి వెంటనే లక్ష రూపాయల రుణం అదే విధంగా చూడాలని జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా 200 కోట్ల రూపాయల నిధులతో గోదావరి జలాలను జిల్లాకు మళ్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు.అధికారులు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, గ్రామ పంచాయితీలకు మంజూరు చేసిన నిధులను నియమ నిబంధనల ప్రకారం మాత్రమే ఉపయోగించుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రజాధనాన్ని వృధా కాకుండా చూసుకోవాలని సూచించారు. చిన్న అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు పెద్ద మొత్తంలో ప్రయోజనాలు చేకూరుతాయని, జిల్లా అభివృద్ధి కోసం మెరుగైన ప్రణాళికలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ సి ఈ సురేష్, ఈ ఈ మాణిక్య రావు, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేరళంలో లెఫ్ట్ ఫ్రంట్ మీద విరుచుకపడ్డ రేవంత్



తిరువనంతపురం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేరళంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీపీఐ, సీపీఎం పార్టీల లెఫ్ట్ ఫ్రంట్ కు ఓటు వేస్తే నరేంద్ర మోదీకి వేసినట్టే అని రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేసారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, నరేంద్ర మోదీకి నీడ లాంటి వాడు అని, వాళ్లిద్దరూ అన్నదమ్ముల లాంటివారు అని అన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి ఇళ్లు కూల్చిన అంశం మీద ఇటీవల పినరయి విజయన్ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. రెండు రోజుల కేరళ ప్రచారంలో భాగంగా ఇవాళ సీపీఐ, సీపీఎం లెఫ్ట్ ఫ్రంట్ను రేవత్ టార్గెట్ చేసారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన మేరకు రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా రైతులకు పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను తయారు చేశామన్నారు. ఈ పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించి భూ వివాదాల పరిష్కారానికి తొలి అడుగు వేయబోతున్నామని వెల్లడించారు. ఇక్కడ వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేర్పులు చేసి భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేరళం పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాసరెడ్డి బుధవారం నాడు ఈ పోర్టల్ ప్రారంభానికి సంబంధించి రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రైతు కోణంలో రూపొందించామని సామాన్య ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 2నుంచి ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లు పోర్టల్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గతంలో మాదిరిగా రైతులు తమ భూ సేవల కోసం మీ సేవ కేంద్రాలకు వెళ్లవలసిన పనిలేకుండా తన ఇంటి నుంచే భూ సేవలు పొందేవిధంగా పోర్టల్‌ను రూపొందించామని అన్నారు. రైతులు తమ భూమి హద్దులు తేల్చాలని సర్వే అధికారుల చుట్టూ తిరిగేవారని,. ఇప్పుడు ఎక్కడికీ వెళ్లకుండా ఇంటి నుంచే భూభారతి పోర్టల్ ద్వారా పొందవచ్చున్నారు. రైతు లాగిన్ అయిన వెంటనే తనకు ఉన్న భూమి వివరాలు కనిపిస్తాయి. ఎన్నిఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు ఎంతచెల్లించాలో కనిపిస్తుంది. ఫీజు చెల్లించిన తర్వాత ఆ వివరాలు ఆ గ్రామంలో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ లాగిన్‌కు వెళుతుంది. ఆతర్వాత రెండు రోజుల్లో ఆ రైతు భూమికి ఆనుకొని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేస్తారు. తర్వాత ఏడు రోజుల్లోపు సర్వే తేదీని సదరు లైసెన్స్‌డ్ సర్వేయర్ ఖరారు చేయడమేగాక సర్వేకూడా రోవర్లతో పూర్తి చేస్తారు. దీనిని సిస్టమ్‌లో నమోదు చేశాక అది మండల సర్వేయర్ స్క్రూటినీకి వెళుతుంది. ఆపై మండల తహశీల్దార్ ఆమోదం పొందాక దరఖాస్తుదారైన రైతుకు ఎల్‌పిఎమ్, భూధార్ నెంబర్‌ల కేటాయింపు జరుగుతుంది. ఈ వివరాలు భూభారతి పోర్టల్‌లో కూడా నిక్షిప్తమవుతాయి. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ ను జనరేట్ చేసి భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ ప్రక్రియలో రిజిస్ట్రేషన్ దరఖాస్తు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేవరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ ఎమ్ ఎస్ అలర్ట్స్ పంపిస్తారు.

భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్యవసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నామని ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే మ్యాప్ ( ఎల్‌పిఎమ్) యూనిక్ నెంబరు, అదేవిధంగా ప్రతి సర్వే నెంబర్‌కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని వెల్లడించారు.

## ఏపీ ప్రజలకు అభినందనలు... తెలంగాణ హామీల అమలులో కేంద్రం

## విఫలం: టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఏర్పాటుకు చట్టబద్ధత కల్పిస్తూ లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదించడాన్ని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.

అయితే, ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రానికి విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం--2014లో తెలంగాణకు పలు కీలక హామీలు ఉన్నప్పటికీ, వాటి అమలులో కేంద్రం వివక్షపూరిత వైఖరిని ప్రదర్శించడం ఆందోళన కలిగిస్తోందన్నారు.

బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం స్థాపన, సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా వంటి ముఖ్య అంశాలు ఇంకా ఆచరణలోకి రాలేదని ఆయన గుర్తుచేశారు. ఇవన్నీ తెలంగాణ అభివృద్ధికి కీలకమని స్పష్టం చేశారు.

అలాగే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్ర ప్రభుత్వం తన హామీలను నిలబెట్టుకోలేదని ఆరోపించారు.

ఒక రాష్ట్రానికి చట్టబద్ధతతో ముందుకు తీసుకెళ్లే చర్యలు తీసుకుంటూ, మరో రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించడం సమంజసం కాదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజాబలం

02 ఏప్రిల్ 2026 గురువారం

# కేరళలో ఐదు గ్యారంటీలు గట్టెక్కిస్తాయా

ఆరు గ్యారంటీలు ఇచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఇదే తరహా వ్యూహాన్ని కేరళంలోనూ అమలు చేస్తోంది. మలయాళీలకు ఐదు గ్యారంటీలను హస్తం పార్టీ ఆఫర్ చేస్తోంది. తెలంగాణ తరహాలోనే మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అయితే అక్కడి బడ్జెట్ పరిమితులు, ప్రజల ఆలోచనా విధానాన్ని దృష్టిలో ఉంచుకొని మిగతా హామీల అమలు విషయంలో హస్తం పార్టీ ఆచితూచి వ్యవహరించింది.ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా.. ఏప్రిల్ 9న కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్‌కు కొద్ది రోజులే గడువు ఉండటంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈసారి కేరళంలో బీజేపీ కూడా బలంగా ప్రచారం చేస్తోంది. దీంతో కొన్ని నియోజకవర్గాల్లో త్రిముఖ పోరు ఉండే అవకాశం ఉంది. అయితే చాలా చోట్ల మాత్రం పోటీ ప్రధానంగా అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష కాంగ్రెస్ కూటమి యూడీఎఫ్ మధ్యే ఉండే అవకాశం ఉంటుందని అంచనా. గత పదేళ్లుగా కేరళలో అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్ హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తుండగా.. ఈసారి ఎలాగైనా మలయాళీల మనసు గెలవాలని హస్తం పార్టీ పట్టుదలతో ఉంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. ఇప్పుడు మలయాళ గడ్డ మీద పాగా వేయడం కోసం ఐదు గ్యారంటీలను సిద్ధం చేసింది. మహిళలు, యువతను తమవైపు తిప్పుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ హామీలను ఇచ్చింది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని కేరళంలోనూ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇప్పటికే కర్ణాటక, తెలంగాణల్లో ఈ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.కాలేజీలకు వెళ్తున్న అమ్మాయిలకు నెలకు రూ.1000 చొప్పున ఆర్థిక సాయం చేస్తామని కేరళంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. తెలంగాణలో ప్రతి మహిళకు నెలకు రూ.2500 చొప్పున ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ హామీ తెలంగాణలో ఇంకా అమలు కాలేదు. దీంతో కేరళంలో ఈ హామీని మార్చారని భావించొచ్చు.కేరళలో ప్రస్తుతం నెలకు రూ.2 వేల చొప్పున పెన్షన్లు ఇస్తుండగా.. దాన్ని రూ. 3 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. తెలంగాణలో ఫించన్లను రూ.4 వేలకు పెంచుతామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అయితే ఈ హామీ కూడా ఇంకా అమలు చేయలేదు.ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమాను అందిస్తామని కేరళ కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ పథకానికి కేరళ మాజీ సీఎం ఉమెన్ చాందీ పేరు పెడతామని ఆ పార్టీ ప్రకటించింది. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కారు ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచిన సంగతి తెలిసిందే.యువత వ్యాపారాలు చేసుకోవడానికి వీలుగా చిన్న వ్యాపారాల కోసం రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని కేరళ కాంగ్రెస్ హామీ ఇచ్చింది. వృద్ధుల సంక్షేమాన్ని పర్యవేక్షించడం కోసం ప్రత్యేకమైన మంత్రిని నియమిస్తామని కేరళ కాంగ్రెస్ ప్రకటించింది. రబ్బరు సాగు చేసే రైతులను ఆకట్టుకోవడం కోసం కిలో రబ్బరుకు రూ.250 చెల్లిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది.రైతులకు అందించే పెట్టుబడి సాయాన్ని ఎకరానికి ఏడాదికి రూ.10 వేల నుంచి రూ.16 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల ముంగిట హామీ ఇచ్చింది. అలాగే వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, వరికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని హస్తం పార్టీ హామీ ఇచ్చింది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్టుబడి సాయం 'రైతు భరోసా'ను ఎకరానికి రూ.12 వేలకు మాత్రమే పెంచింది. రూ.2 లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ హామీని దాదాపుగా నెరవేర్చింది.ఇందిరమ్మ ఇండ్లు పేరిట సొంత స్థలం ఉన్న పేదలు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, గృహ జ్యోతి కింద ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలంగాణ ఎన్నికల ముంగిట హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ హామీలను అమలు చేస్తోంది. అలాగే పేద కుటుంబాలకు రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలంగాణలో హస్తం పార్టీ హామీ ఇచ్చింది.యువ వికాసం కింద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం రూ.5 లక్షల వరకు సాయం చేస్తామని.. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.మహిళలను ఆకట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఇచ్చింది. రైతుల కోసం తెలంగాణలో పెట్టుబడి సాయాన్ని భారీగా పెంచుతామని హామీ ఇచ్చింది. కానీ ఆ స్థాయిలో పెంచలేకపోయింది. అలాగే తెలంగాణలో మహిళలందరికీ రూ.2500 చొప్పున ప్రతినెలా ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ.. ఇంకా అమలు కాలేదు. దీంతో కేరళంలో కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున సాయం చేస్తామని హామీ ఇచ్చింది.ఆరోగ్య బీమా విషయంలో మాత్రం తెలంగాణ కంటే మెరుగ్గా కేరళంలో హామీ ఇచ్చింది. తెలంగాణకు వచ్చే ఆదాయం ఎక్కువ, ఇక్కడి బడ్జెట్ ఎక్కువ. సంక్షేమ పథకాలకు ఇక్కడ ప్రాధాన్యం ఎక్కువ. దీంతో సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణలో కాంగ్రెస్ హామీలు ఇచ్చింది. 2026-27 తెలంగాణ బడ్జెట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుకే రూ.50 వేల కోట్లకుపైగా కేటాయించింది.కానీ కేరళం విషయానికి వస్తే.. ఆ రాష్ట్ర ఆదాయం తెలంగాణతో పోలిస్తే తక్కువ. అక్కడి ప్రజలు బాగా చదువుకున్నవారు. ఇప్పుడు అక్కడున్న ఉచిత పథకాలు కూడా తెలంగాణ స్థాయిలో లేవు. దీంతో అక్కడి పరిస్థితులకు తగ్గట్టుగా, మలయాళీలను ఆకట్టుకునేలా హామీలు ఇచ్చింది. తెలంగాణలో లాగే కేరళంలోనూ మహిళలు, యువతను తమవైపు తిప్పుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నం ఎంత మేర సక్సెస్ అవుతుందనేది మరి కొద్ది రోజుల్లోనే తేలనుంది.

# లోక్‌సభలో అమరావతి బిల్లు ఆమోదం - ఇండీ కూటమి పార్టీలు కూడా మద్దతు!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1, లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు-2026కు ఆమోదం లభించింది. ఆంధ్రప్రదేశ్ ఏకైక శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సవరణ బిల్లు-2026 కు లోక్‌సభ బుధవారం ఆమోదం తెలిపింది. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ సుదీర్ఘ చర్చలో వైఎస్‌ఆర్‌సీపీ మినహా అన్ని పార్టీలు సమర్థించాయి. పదేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, 2024 జూన్ 2 నుండి అమరావతిని అధికారిక రాజధానిగా గుర్తించేలా ఈ బిల్లులో నిబంధనలను చేర్చారు. ఈ బిల్లు ఆమోదంతో అమరావతికి రాజ్యాంగబద్ధమైన గుర్తింపు లభించినట్లయింది. అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. మూజువాణీ ఓటు ద్వారా బిల్లుకు ఆమోదం తెలిపారు. అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వెళ్లనుంది.ఈ చర్చలో ఇండీ కూటమి అనూహ్యంగా బిల్లుకు మద్దతు ప్రకటించడం విశేషం. కాంగ్రెస్ పార్టీ తరపున మాణికం ఠాగూర్ వంటి నేతలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజధాని ఏర్పాటు ఉండాలని, అమరావతికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం రాజకీయాల కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తాము ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రతిపక్ష సభ్యులు పేర్కొన్నారు. దీంతో బిల్లుపై చర్చలో మెజారిటీ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సానుకూలత వ్యక్తం చేశాయి. అయితే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించింది. వైసీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఈ చర్చకు సమాధానమిస్తూ.. ఏపీ అసెంబ్లీ తీర్మానం మేరకే ఈ సవరణ చేస్తున్నామని, ఇది రాష్ట్ర ప్రగతికి ఊతమిస్తుందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు , ఇతర విభజన హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. చర్చ అనంతరం స్పీకర్ ఓం బిర్లా సమక్షంలో మూజువాణి ఓటు ద్వారా ఈ బిల్లును ఆమోదించారు. గురువారం ఈ బిల్లు రాజ్యసభ ముందుకు వెళ్లనుంది. రాజ్యసభలో ఆమోదం తర్వాత రాష్ట్రపతి కి పంపుతారు . అక్కడ తుది ఆమోదం తరవాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. దాంతో ఏపీ రాజధానిగా అమరావతి శాశ్వతం అవుతుంది. మళ్లీ మార్చాలంటే.. పార్లమెంట్ లోనే చట్టం చేయాల్సి ఉంటుంది.

## పెమ్మసాని భావోద్వేగం

ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ భావోద్వేగంగా ప్రసంగించారు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధానిగా అభివర్ణించిన ఆయన, ఒక "అమరావతి బిడ్డగా" ఈ బిల్లుపై మాట్లాడటం తన అదృష్టమని పేర్కొన్నారు. రూపాయి ఖర్చు లేకుండా వేల ఎకరాల భూమిని సమీకరించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదని, ఆయనపై ప్రజలకున్న నమ్మకమే అమరావతికి పునాది అని కొనియాడారు. అమరావతి కోసం రైతులు, ప్రజలు 1631 రోజులు పోరాడారని పెమ్మసాని గుర్తుచేశారు.గత ప్రభుత్వ హయాంలో రాజధాని రైతులు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొన్న ఇబ్బందులను మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు. వికేంద్రీకరణ పేరుతో అప్పటి సీఎం జగన్ మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారని, 29 వేల మంది రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. 'న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు' యాత్ర చేసిన మహిళా రైతులను లాఠీలతో వేధించారని, వారి కన్నీళ్లే నేడు ఈ చట్టానికి పునాదిగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అణిచివేత వల్లే అమరావతి ఉద్యమం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఆయన అన్నారు.రాష్ట్రాభివృద్ధిలో రాజధాని పాత్ర అత్యంత కీలకమని, బెంగళూరు, చెన్నై తరహాలో అమరావతి కూడా ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్‌లా మారాలని పెమ్మసాని ఆకాంక్షించారు. రాజధాని మార్పుపై భవిష్యత్తులో ఎలాంటి రాజకీయ అస్థిరత ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ చట్టసవరణ తెస్తున్నామని స్పష్టం చేశారు. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందా అన్న అనుమానాలకు ఈ బిల్లు ముగింపు పలుకుతుందని చెప్పారు. ఈ చట్టబద్ధతకు సహకరించిన ప్రధాని మోదీకి, కూటమి ఐక్యతకు కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతి: పురందేశ్వరి



న్యూఢిల్లీ: ఏపీకి శాశ్వత రాజధానిగా అమరావతి కొనసాగుతుందని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చలో రాజమండ్రి ఎంపీ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన ప్రక్రియ సరిగ్గా జరగలేదని, ఆనాడు పార్లమెంట్‌లో లైట్లు, కెమెరాలు ఆపివేసి కనీస చర్చ లేకుండానే బిల్లును పాస్ చేశారని పురంధేశ్వరీ గుర్తుచేశారు. ఆనాటి విభజన బాధ నుంచి, ప్రజల ఆగ్రహం నుంచే ఏపీ రాజధానిగా అమరావతి ఆవిర్భవించిందని చెప్పారు. ఏపీ విభజన అనంతరం రాజధాని లేని రాష్ట్రంగా రాష్ట్రంలో పాలన ప్రారంభమైంది. రాజధాని అమరావతి కోసం 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి భూములిచ్చారని పురందేశ్వరి గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి భవితవ్యం అంధకారంలో పడిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కావాల్సిన రాజధానికి భూములు త్యాగం చేసిన రైతుల పట్ల గత ప్రభుత్వం అత్యంత అమానుషంగా ప్రవర్తించిందని ఆమె విమర్శించారు. ఈ చట్టసవరణ ద్వారా అమరావతికి శాశ్వత గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.

## వైసీపీ వాకౌట్

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అమరావతి బిల్లును లోక్ సభలో వ్యతిరేకించింది. అమరావతికి వ్యతిరేకం కాదని తాము చర్చలో పాల్గొంటామని మిథున్ రెడ్డి సమావేశం ప్రారంభానికి ముందు మీడియా ప్రతినిధులతో చెప్పారు. అయితే సభలో చర్చ ప్రారంభమయ్యే సరికి పూర్తిగా వ్యూహం మారిపోయింది. తాడేపల్లిలో జగన్ మోహన్ రెడ్డి ప్రెస్మీట్ చూసిన తర్వాత మిథున్ రెడ్డి తన వ్యూహం మార్చుకున్నారేమో కానీ.. ప్రస్తుత రూపంలో తాము బిల్లును వ్యతిరేకిస్తున్నామని చెప్పి వాకౌట్ చేస్తున్నట్లుగా ప్రకటించి . .. మిగిలిన ముగ్గురు ఎంపీలతో కలిసి బయటకు వెళ్లిపోయారు. ప్రసంగంలో మిథున్ రెడ్డి బిల్లును వ్యతిరేకిస్తూనే తమ పార్టీ అమరావతికి వ్యతిరేకం కాదని, కానీ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధిని ఆకాంక్షిస్తుందని స్పష్టం చేశారు. కేవలం ఒకే ప్రాంతానికి రూ. 15 వేల కోట్లు కేటాయించడం వల్ల మిగిలిన వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ఉత్తరాంధ్రలు నిర్లక్ష్యానికి గురవుతాయన్నారు. కేంద్రం ఇచ్చే ఈ నిధులు గ్రాంటుగా ఉండాలని, అప్పుల రూపంలో ఇస్తే రాష్ట్రం మరింత ఆర్థిక సంక్షోభంలో పడుతుందన్నారు. రాజధాని నిర్ణయం అన్నది రాష్ట్ర నిర్ణయం అని గతంలో కేంద్రం హైకోర్టులో అఫిడవిట్ వేసిందన్నారు. అమరావతి రైతులకు ప్లాట్లు ఎప్పుడిస్తారో బిల్లులో పెట్టాలన్నారు. ఇప్పటికే యాభై వేల ఎకరాలున్నాయని..మరో యాభై వేల ఎకరాలెందుకని మితున్ రెడ్డి ప్రశ్నించారు. విభజన చట్టంలోని హామీలను కేంద్రం అమలు చేయడం లేదన్నారు. ఏడు వెనుకబడిన జిల్లాలకు ఇస్తామన్న బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీని వెంటనే విడుదల చేయాలని కోరారు. రాజధాని కోసం తీసుకున్న రుణాలు భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలపై భారంగా మారుతాయని, ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే, పోలవరంప్రాజెక్టునుత్వరితగతినపూర్తి చేసేందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా అంశాన్ని విస్మరించకూడదనిఆయన ప్రసంగంలో చెప్పారు. వికేంద్రీకరణ ఆలోచనను కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదని వైసీపీ వాకౌట్
కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల చూపిస్తున్న వివక్షకు నిరసనగా వైఎస్సార్‌సీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు. కేవలం ఒకే నగరానికి ప్రాధాన్యత ఇస్తూ, రాష్ట్రం మొత్తం సమతుల్యంగా ఎదగాలన్న వికేంద్రీకరణ ఆలోచనను కేంద్రం పరిగణనలోకి తీసుకోకపోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం, వెనుకబడిన ప్రాంతాల హక్కుల కోసం తమ పోరాటం పార్లమెంటు లోపల , వెలుపల కొనసాగుతుందని చెప్పారు.

## లోకేశ్ ఫుల్ హ్యాపీ



ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే చారిత్రక ఘట్టం పార్లమెంటులో ఆవిష్కృతమవుతున్న వేళ, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఆ క్షణాలను టీవీలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. లోక్‌సభలో అమరావతి బిల్లు ఆమోదం పొందిన వెంటనే ఆయన చప్పట్లు కొట్టి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సభలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, బీజేపీ ఎంపీ పురందేశ్వరి అమరావతికి మద్దతుగా మాట్లాడుతున్న దృశ్యాలను తన ఫోన్‌లో వీడియో తీశారు.'ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని' నినాదంతో, అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ గతంలో చేసిన ఏకగ్రీవ తీర్మానానికి అనుగుణంగా, అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును నేడు లోక్ సభలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసింది.ఈ చారిత్రక సందర్భంపై లోకేశ్ స్పందిస్తూ, ఇది ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే రోజని అభివర్ణించారు. "నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ - నా రాజధాని అమరావతి" అని ప్రతి ఒక్కరూ చెప్పుకునే రోజు ఇదని అన్నారు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షల విజయమని, రైతుల త్యాగాలకు దక్కిన దైవ ఆశీస్సులని, శాంతియుత పోరాటానికి లభించిన ఫలితమని పేర్కొన్నారు.అమరావతి బిల్లుకు మద్దతుగా నిలిచిన కేంద్ర ప్రభుత్వానికి, ఇతర పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధానిగా అమరావతి నిలిచిందని పేర్కొంటూ, "జై ఆంధ్రప్రదేశ్.. జయహో అమరావతి" అని నినదించారు."అమరావతి చట్టబద్దత బిల్లుపై లోక్ సభలో జరిగిన చర్చ మొత్తం టీవీలో చూశాను. ఉత్కంఠ రేపింది. అమరావతి చరిత్ర-సంస్కృతి, ఆవశ్యకత సభ్యులు వివరిస్తుంటే ఒక ఆంధ్రుడిగా రోమాలు నిక్కబొడుచుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం, దేశంలోని వివిధ పార్టీలు నిలవడం ఐదుకోట్ల ఆంధ్ర ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టింది. లోక్ సభ వేదికగా అమరావతి గొప్పతనం దేశమంతటికీ మరోసారి పరిచయమైంది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రజాస్వామ్య దేవాలయం పార్లమెంటులో చరిత్ర సృష్టించిన అమరావతి చట్టబద్ధత బిల్లు చర్చలో పాల్గొనకుండా వైసీపీ సభ్యులు వాకౌట్ చేయడం వారి ద్రోహబుద్ధికి నిదర్శనం. జగన్ ఎన్ని జన్మలెత్తినా అమరావతిలో ఒక్క ఇటుకనూ తాకలేడు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధినీ ఆపలేడు. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ శాశ్వతం, నా రాజధాని అమరావతి అజరామరం" అంటూ లోకేశ్ ఓ ప్రకటన కూడా విడుదల చేశారు.






నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి: బుధవారంనాడు నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమామహేందర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎలక్షన్స్ సర్ ఓటరు నమోదు కార్యాక్రమం కొరకు పార్టీ ఆవిర్భవ దినోత్సవం బీ.ఆర్ అంబేదర్కర్ జయంతి, బాబు జగ్‌జీవన్‌రావ్ జయంతి భూత్‌కమీటీల కొరకు చర్చించడం జరిగినది.ఈ కార్యక్రమంలో శ్రీధర్, సుబాష్‌చందర్, లాల్‌సింగ్ ,శంకర్ యాదవ్ ,డా॥ సురేఖ ,శశికళ క్రిష్ణ ,సురేందర్ , క్రిష్ణ , గోవింద్‌రాఠి , రమేష్‌లాల్ యాదవ్ ,నటరాజ్ నామ్‌దారి,జేడీ నితిన్ ,సీనీయర్ నాయకులు ,కార్యకర్తలు పాల్గోన్నారు.

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్దేశిత ప్రణాళిక ప్రకారం సాగాలి:

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి**ఏప్రిల్ 01, 2026-నిర్మల్:-జిల్లాలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్దేశిత ప్రణాళిక ప్రకారం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రేపటి రోజున గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో గ్రామ, వార్డు సభలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ గ్రామ సభల్లో భాగంగా, ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. వివిధ పథకాల రూపాలలో లబ్ధి పొందిన వారి వివరాలు వెల్లడించాలని చెప్పారు. గ్రామ సభలకు హాజరయ్యే వారికి అవసరమగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున నిర్ణీత సమయంలో గ్రామ సభలను ముగించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# రేషన్ కార్డుదారులకు 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ.

## .జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సయ్యద్



ఏప్రిల్, మే, జూన్ ఈ మూడు నెలలకు సంబంధించిన బియ్యం ఏప్రిల్ నెలలోనే పంపిణీ జరిగేలా చూడాలని , మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది.బిదేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలోనే రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది.ములుగు జిల్లాలో దాదాపు 1 లక్ష 2 వేలకి పైగా కార్డులు ఉన్నాయి. ఒకేసారి మూడు నెలలకు సరిపడ కోటా 5,490ఓబ బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినదని,తగు ఏర్పాట్లు చేసినామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సయ్యద్ షా ఫైసల్ హుస్సైని తెలియపరిచినారు.బిఒకేసారి మూడు నెలలకు సంబంధించి ఒక్కో కార్డుదారుడు 3 సార్లు వేలి ముద్ర (థంబ్) వేయాల్సి ఉందని, దీనికి తోడు సర్వర్ సమస్యలు రాకుండా తగు చర్య లు తీసుకుంటున్నామనిజిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తెలియపరిచినారు.

# ద్విచక్ర వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకుంటే చర్యలు తప్పవు

## ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు



**ప్రజాబలం ప్రతినిధి (వేములవాడ మార్చి -01)** వేములవాడ పట్టణంలోని మూలవాగు బ్రిడ్జిపై బుధవారం రోజున ద్విచక్ర వాహనాల తనకి ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు నేతృత్వంలో నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు ఫైన్ లు విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరి ధ్రువ పత్రాలు అనగా ఆర్ సి, లైసెన్స్, పొల్యూషన్ నడిపే వ్యక్తి హెల్మెట్, వాహనానికి ఇన్సూరెన్స్, తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో ఇక చర్యలు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వారి కుటుంబం చిన్న భిన్నం అవుతుందని గుర్తుంచుకోవాలని అలాగే మైనర్లకు వాహనం ఇవ్వకూడదని ఇచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మద్యం తాగి వాహనం నడిపితే వారికి ఫైన్ తో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉందని వారన్నారు.





# ఏసీబీ వలలో వీఆర్వో

నెల్లూరు జిల్లా చేజర్ల మండలం ఆదురుపల్లి వద్ద ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. చుక్కల భూములను మార్చేందుకు రైతు గంట. అంజిబాబు నుండి ఏటూరు విఆర్ఓ వంశీ 40,000 రూపాయలు డిమాండ్ చేసాడు. ఆదురుపల్లిలోని ఓ టీ అంగడి వద్ద 40,000 ఇస్తుండగా ఏసీబీ అధికారులు కాపు కాసి పట్టుకున్నారు.

# వాటర్ ప్రాబ్లం తీర్చిన టేక్మాల్ సర్పంచ్ సుధాకర్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** టేక్మాల్,మండల కేంద్రంలోని 10 వ వార్డు జంగిల్ గల్లీలో నీటి ఎద్దడి ఉన్నందున టేక్మాల్, గ్రామ సర్పంచి తుమ్మిగారి సుధాకర్, వెంటనే స్పందించి, బోర్ వేయించి సింగల్ ఫేస్ మోటార్ దించి బిగించారు, దీంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ సర్పంచ్ కి వార్డు మెంబర్లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు, ఈవో రాకేష్, మాన్ కిషన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, డైరెక్టర్ సాగర్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు, వీరందరికీ జంగిటి గల్లి తరపున, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన, భోగం శ్రీలత,బాలకృష్ణ.

# 46 డివిజన్లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

## ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ









**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ నందు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సుమారు 29.50 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు సిమెంట్ రోడ్లు పనులను ఖమ్మం నగర మేయర్ శ్రీమతిపునుకొల్లు నీరజ ప్రారంభించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని వారికి అందించడమే మంత్రి తుమ్మల ధ్యేయం అని అన్నారు. స్థానిక జూబ్లీ పుర సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల నిర్మాణానికి ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని, కావున ప్రజల సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో మంత్రి వర్యులు తుమ్మల గారు రాజీ పడరని గుర్తుజేశారు. ప్రభుత్వ పథకాల అమలులో మరియు అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని అన్నారు స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి మరియు సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల కు యువ నాయకులు తుమ్మల యుగంధర్ కు మేయర్ కమిషనర్ కు మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు నాణ్యమైన పనులు చేయాలని సూచించారు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. మున్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్ కురుమ సంఘం అధ్యక్షుడు మరాటి రమేష్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం రమేష్ శాలివాహన సంఘం అధ్యక్షుడు శనిగరం ఉప్పలయ్య రజక సంఘం అధ్యక్షుడు గోనెల రవిశంకర్ నాయకులు దయ్యాల నాగేశ్వరరావు కాటం యాదయ్య, జెట్ట కృష్ణయ్య బాల్దె నాగేశ్వరరావు, ఎమ్మె రామకృష్ణ, మోటె పాపులు, దయ్యాల రాం మల్లేశం, కెమిడి శ్రీనివాస్, మంగ యాదయ్య, బిజ్జ నరసింహ స్వామి, మరాటి యాదయ్య, తుపాకుల మధు, చిందం సైదులు, ఎమ్మె రాంబాబు, ఏనుగు వినయ్, మోటె కుమార్, చల్లా సైదులు, కర్రె జనార్ధన్, ఊటుకూరి ఆంజనేయులు, మోటె ప్రవీణ్, రుద్ర సదానందం ఇంజనీరింగ్ అధికారులు స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు

# బీరప్ప దేవుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



**ప్రజాబలం ప్రతినిధి వేములాడ మార్చి -01** వేములవాడ వీలిన గ్రామమైన శాత్రాజుపల్లిలో బుధవారం రోజున బీరప్ప పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ పండుగకు రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమ కులస్తుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బీరప్ప పట్నాలు అద్భుతంగా నిర్వహిస్తున్న కులస్తులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు వారి కుల దైవం ఆశీర్వాదంతో పాడిపంటలు వర్షాలు సకాలంలో కురిసేలా దీవించి అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారన్నారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ కురుమ సంఘం సభ్యులు మేకల చిన్నయ, శ్రీనివాస్ రఘుపతి, గుడిసె మనోజ్, వినోద్ మహేందర్, బిజెపి నాయకులు పిన్నింటి హనుమాన్లు మహంకాళి శ్రీను రేగుల రాజకుమార్ జవ్వాజి రాజశేఖర్ బిల్లా కృష్ణ యశ్వంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# జనసేనలోకి వంగా గీత

కాకినాడ, ఏప్రిల్ 1, రాష్ట్ర రాజకీయాల్లో పిఠాపురం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఈ నియోజకవర్గ నుంచి పోటీ చేసిన తర్వాత దీని ప్రాధాన్యం పెరిగింది. గత కొంతకాలంగా ఇక్కడ కూటమి దూకుడుగా ఉంది. రాష్ట్ర డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తుండడంతో అభివృద్ధి సైతం పరుగులు పెడుతోంది. ఇంకోవైపు టిడిపి ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే వర్మ ఉన్నారు. కూటమిపై రకరకాల అభిప్రాయాలు ఉన్న ఇక్కడ మాత్రం బలంగానే ఉంది. ఈ తరుణంలో ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు తగ్గాయి. ఆ పార్టీ క్యాడర్లో నిరుత్సాహం అలుముకుంది. పవన్ పై వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన వంగా గీత ఇప్పుడు పెద్దగా యాక్టివ్ గా లేరు. ఆ నియోజకవర్గంలో వైసిపి గెలిచే ఛాన్స్ లేదని తెలిసి ఆమె పూర్తిగా సైడ్ అయినట్లు ప్రచారం నడుస్తోంది. జగన్మోహన్ రెడ్డికి సైతం తాను అక్కడ పని చేయలేనని క్లియర్ కట్ గా చెప్పినట్లు సమాచారం.మొన్నటి ఎన్నికల్లో కాకినాడ ఎంపీగా ఉన్న వంగా గీతను తీసుకొచ్చి పిఠాపురంలో పోటీ చేయించారు. మహిళ నేతకు కావడంతోపాటు గతంలో పిఠాపురం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించడంతో ఆమె వైపు మొగ్గు చూపారు. ఆపై ముద్రగడ పద్మనాభం సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఇచ్చేది పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని శపథం చేశారు. దీంతో ఊరు హోరాహోరీగా ఉంటుందని అంతా భావించారు. కానీ అటువంటి పరిస్థితి లేదు. ఏకంగా 70000 ఓట్లకు పైగా మెజారిటీతో గెలిచారు పవన్ కళ్యాణ్. గెలిచిన తరువాత మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ నియోజకవర్గం వర్గాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్నారు. అక్కడి ప్రజలు పవన్ కళ్యాణ్ పనితీరు పట్ల సంతృప్తిగా ఉన్నారని కూడా తెలుస్తోంది. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ధైర్యం చెప్పే నేతలు లేకుండా పోయారు. రాష్ట్రస్థాయి విషయాలు మాట్లాడేందుకే అన్నట్టు ముద్రగడ పద్మనాభం పరిస్థితి ఉంది. వంగా గీత సైతం పార్టీ శ్రేణులకు పెద్దగా ప్రయారిటీ ఇవ్వడం లేదు. స్థానికంగా కూడా అందుబాటులో లేరని తెలుస్తోంది. కొద్దిరోజుల కిందట జగన్మోహన్ రెడ్డి వంగా గీతను పిలిచి మాట్లాడారట. పిఠాపురం నియోజకవర్గంలో యాక్టివ్ కావాలని సూచించారట. అందుకు ఆమె అంగీకరించలేదట. పవన్ కళ్యాణ్ ఉండగా పిఠాపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ గెలిచే పొజిషన్లో లేదని.. అందుకే తాను నియోజకవర్గ ఇన్చార్జి పోస్టును తీసుకోలేనని ఆమె తేల్చి చెప్పారట. తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన వంగా గీత ప్రజారాజ్యం పార్టీలో కూడా పనిచేశారు. అందుకే ఆమె విషయంలో పవన్ కళ్యాణ్ సైతం గౌరవంగానే మెలిగారు. ఎన్నికల ఫలితాల తర్వాత ఆమెను జనసేనలో చేర్చుకుంటామని కూడా బాహటంగానే చెప్పారు పవన్. అయితే ఇప్పుడు వంగా గీత వ్యవహార శైలి చూస్తుంటే ఆమె జనసేనకు దగ్గరవుతారా? అనే అనుమానాలు కూడా ఉన్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# బీరప్ప దేవుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



**ప్రజాబలం ప్రతినిధి వేములాడ మార్చి -01**
వేములవాడ వీలిన గ్రామమైన శాత్రాజుపల్లిలో బుధవారం రోజున బీరప్ప పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ పండుగకు రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమ కులస్తుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బీరప్ప పట్నాలు అద్భుతంగా నిర్వహిస్తున్న కులస్తులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు వారి కుల దైవం ఆశీర్వాదంతో పాడిపంటలు వర్షాలు సకాలంలో కురిసేలా దీవించి అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారన్నారు. వారి వెంట పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ కురుమ సంఘం సభ్యులు మేకల చిన్నయ, శ్రీనివాస్ రఘుపతి, గుడిసె మనోజ్, వినోద్ మహేందర్, బిజెపి నాయకులు పిన్నింటి హనుమాన్లు మహంకాళి శ్రీను రేగుల రాజకుమార్ జవ్వాజి రాజశేఖర్ బిల్లా కృష్ణ యశ్వంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ కొత్త గేమ్ ప్లాన్

విజయవాడ, ఏప్రిల్ 1, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు ఒక కొత్త పోరాటం మొదలైంది. అసెంబ్లీలో తగినంత సంఖ్యాబలం లేకపోయినా, అధికార కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తోంది. రాష్ట్ర స్థాయిలో శాసనమండలిని, జాతీయ స్థాయిలో పార్లమెంటును వేదికలుగా చేసుకుని కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడమే ఈ కొత్త గేమ్ ప్లాన్ అసలు ఉద్దేశంగా కనిపిస్తోంది.అసెంబ్లీలో వైసీపీ బలం తక్కువగా ఉండటంతో, సభా కార్యక్రమాలకు దూరంగా ఉంటోంది వైసీపీ. అయితే శాసనమండలిని మాత్రం వదులుకోవడం లేదు. మండలిలో వైసీపీకి మెజారిటీ ఉండటాన్ని పూర్తిస్థాయిలో అనుకూలంగా మార్చుకుంటోంది. ఇటీవల 15 రోజుల పాటు జరిగిన సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్సీలు ప్రతిరోజూ ప్రభుత్వాన్ని నిలదీశారు.ముఖ్యంగా తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ నెయ్యి వ్యవహారం, టీటీడీ నిర్ణయాలు, రైతుల సమస్యలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగ భర్తీ వంటి అంశాలపై వైసీపీ గట్టిగా పోరాడింది. లడ్డూ వివాదంపై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టి, వరుసగా వాయిదా తీర్మానాలు ఇచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. చివరకు ప్రభుత్వం పూర్తిస్థాయి చర్చకు సిద్ధం కాకపోయినా, కనీసం స్టేట్‌మెంట్ ఇచ్చేలా చేయగలిగింది. దీన్ని వైసీపీ నేతలు తమ నైతిక విజయంగా చెప్పుకుంటున్నారు. మండలిలో ఉన్న బలాన్ని వాడుకుంటూ అధికార పక్షాన్ని సమాధానం చెప్పాల్సిన పరిస్థితికి నెట్టడంలో వారు సఫలమవుతున్నారు.అదే సమయంలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో పార్లమెంట్ వేదికను వైసీపీ వ్యూహాత్మకంగా వాడుకుంటోంది. వైసీపీ ఎంపీలు పార్లమెంట్‌లో గళం విప్పుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ దాడులు, శాంతిభద్రతల సమస్యలు, అమరావతి అప్పుల అంశాలను వారు ఢిల్లీ వేదికగా ఎండగడుతున్నారు.ఈ వ్యూహంలో భాగంగానే అనంతపురం జిల్లాకు చెందిన ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధుల వెసులుబాటు కల్పించడంలో వైసీపీ చేసిన పోరాటం ఫలితాన్ని ఇచ్చిందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి తిరిగి అనుమతులు ఇవ్వడం తమ విజయమేనని వారు ఘంటాపథంగా చెబుతున్నారు.అసెంబ్లీని స్కిప్ చేసినా.. మండలి, పార్లమెంట్ ద్వారా తమ వాయిస్‌ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని వైసీపీ భావిస్తోంది. ఒకవైపు రాష్ట్రంలో ఎమ్మెల్సీలు, మరోవైపు ఢిల్లీలో ఎంపీలు సమాంతరంగా పోరాటం చేస్తుండటంతో కూటమి సర్కార్ రక్షణలో పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ డ్యూయల్ స్ట్రాటజీ ద్వారా వైసీపీ తన ఉనికిని చాటుకోవడమే కాకుండా, కూటమి వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచగలుగుతోంది

# నిఘా కళ్లలో అమరావతి

గుంటూరు, ఏప్రిల్ 1, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. రాజధాని నగర పరిధిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తూ గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కీలక ప్రకటన విడుదల చేశారు. రాజధాని ప్రాంతంలో ఇటీవల జరుగుతున్న కొన్ని అవాంఛనీయ ఘటనలు, అమరావతి నిర్మాణం తిరిగి ఊపందుకుంటున్న వేళ విద్రోహక శక్తులు తలదూర్చకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ హై అలర్ట్ ప్రకటించినట్టు తెలుస్తోంది. ఈ భద్రతా వ్యూహంలో భాగంగా తక్షణమే అమలులోకి వచ్చేలా ఆరు ప్రధాన ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. కేవలం పగటిపూట మాత్రమే కాకుండా రాత్రి సమయంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం ఈ కొత్త ప్రోటోకాల్ ప్రధాన ఉద్దేశం. రాజధాని లోపలికి వచ్చే, బయటకు వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేసేందుకు 6 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. దీని వల్ల అనుమానితుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. ఆధునిక సాంకేతికతను జోడించి, రాత్రి సమయాల్లో క్షేత్రస్థాయిలో పోలీసులు వెళ్లలేని ప్రాంతాలను సైతం గమనించేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నారు. ఈ డ్రోన్ కెమెరాలు నిరంతరం ఆకాశం నుంచి నిఘా వేసి, అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే కంట్రోల్ రూమ్‌ను అప్రమత్తం చేస్తాయి. పోలీసు వాహనాలు నిరంతరం రాజధాని రహదారులపై గస్తీ తిరుగుతూ ఉంటాయి. ఇది నేరస్తుల్లో భయం కలిగించడమే కాకుండా, స్థానికుల్లో, నిర్మాణ పనుల్లో ఉన్న కార్మికుల్లో భద్రతా భావాన్ని కల్పిస్తుంది. అమరావతిలో ప్రస్తుతం అనేక నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఆయా నిర్మాణ సంస్థలకు ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాజధాని ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత కేవలం పోలీసులదే కాదని, సంబంధిత సంస్థలు కూడా సహకరించాలని పోలీసులు పేర్కొన్నారు.ప్రతి నిర్మాణ ప్రాంగణంలో హైడెఫినిషన్ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. నిర్మాణ సంస్థలు తమ సొంత సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకొని, పగలు, రాత్రి వేళల్లో గస్తీ కాయాలి. నిర్మాణ సమయంలో అగ్నిప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ హెచ్చరించారు.

# వైసీపీ క్రెడిట్ వార్.

కడప, ఏప్రిల్ 1,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమై రెండేళ్లు అవుతోంది. కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఏ ప్రాజెక్టులు పూర్తయినా.. కొత్తవి వస్తున్నా.. అవి తమ క్రెడిట్ అన్నట్టు వ్యవహరిస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తిరిగి క్రెడిట్ చోరీ అంటూ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడుతోంది. మొన్నటి వరకు జగన్మోహన్ రెడ్డి తాము చేసింది చెప్పుకోలేదని చెబుతున్నారు. ఇప్పుడు ఇదిగో మేం చేసాం అంటూ కొత్త పల్లవి అందుకుంటున్నారు. తాజాగా శ్రీకాకుళం జిల్లాలో ఛలో మూలపేట పోర్ట్ అంటూ సౌండ్ చేసింది వైసిపి. టెక్కలి నియోజకవర్గ పరిధిలో నిర్మిస్తున్న ఈ పోర్టు నిర్మాణం తుది దశకు చేరుకుంది. కానీ తమ ప్రభుత్వ హయాంలోనే నిర్మాణం జరిగింది అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్త వాదనను తెస్తోంది. తమ హయాంలోనే 70 శాతం పనులు జరిగాయని.. తమకి క్రెడిట్ ఇవ్వాలని కోరుతోంది. నిన్ననే ఆ పోర్టు వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి వైసిపి నాయకులు గట్టిగానే సౌండ్ చేశారు.2023లో ఈ పోర్టు పనులను ప్రారంభించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అక్కడకు ఏడాది కాలంలోనే ఎన్నికలు వచ్చాయి. అయితే తాము దిగిపోయే నాటికి 70% పనులు పూర్తి చేశామని చెబుతోంది ఆ పార్టీ. ఏడాది కాలంలో 70 శాతం పనులు చేస్తే.. ఈ రెండేళ్ల కాలంలో 30% పనులు జరిగాయా అనే ప్రశ్న వినిపిస్తోంది. పైగా వైసీపీ హయాంకంటే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే పనులు వేగవంతం అయ్యాయన్న వాదన ఉంది. కానీ వైసీపీ ఆలోచన అదికాదు. ఈ పోర్టు నిర్మాణంలో తమ పార్టీ ముద్ర ఉండాలని బలంగా కోరుకుంటుంది. పైగా అదనపు భూసేకరణ అనే అంశం తెరపైకి వస్తే దానిని పట్టుకొని పోరాటం చేయాలని చూస్తోంది. తద్వారా టెక్కలి నియోజకవర్గంలో పాటు శ్రీకాకుళం జిల్లాలో పట్టు పెంచుకోవాలని భావిస్తోంది. అందుకే ఉత్తరాంధ్ర నుంచి వైసిపి నేతలంతా ఈ కార్యక్రమానికి కదలి వచ్చారు.ప్రస్తుతం మూలపేట పోర్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. దాదాపు తుది దశకు చేరుకుంటున్నాయి. ఈ ఏడాది నవంబర్ నాటికి నిర్మాణ పనులు పూర్తిచేసి పోర్టు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది.

ఈ సమాచారంతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. సాధారణంగా ఏదైనా ప్రాజెక్టు పూర్తయ్యాక క్రెడిట్ కోసం ప్రయత్నిస్తుంటారు. కానీ ప్రాజెక్టు ప్రారంభానికి ముందే భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఇది మా వల్లే సాధ్యం అయింది అని ప్రజల్లోకి సంకేతాలు పంపించగలిగింది. అయితే దీనిని కూటమి ధీటుగానే బదులిస్తోంది. ఈ క్రెడిట్ ఆరాటాన్ని ప్రజలు పట్టించుకోరని తేల్చి చెబుతోంది.

# మారనున్న రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు

విశాఖపట్టణం, ఏప్రిల్ 1,లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాలని పునర్విభజించాలని.. వాటి సంఖ్య 50శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో.. ఏపీలో భౌగోళికంగా, రాజకీయంగా కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయ్. 50 శాతం సీట్లు పెంచాలని కేంద్రం తీసుకున్న నిర్ణయంతో.. రాష్ట్రంలో అసెంబ్లీ సీట్ల సంఖ్య 263కి పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా.. ఏకంగా 88 అసెంబ్లీ స్థానాలు పెరగడంతో.. యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చట్టసభల్లో మరింత ప్రాతినిధ్యం పెరుగుతుంది. కొత్త నాయకత్వం అభివృద్ధి చెందుతుంది. చదువుకున్న యువత రాజకీయాల్లోకి వచ్చేందుకు ఈ పరిణామం ఉపయోగపడుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఎమ్మెల్యేల సంఖ్య పెరిగితే.. దానికి తగినట్లుగా శాసన మండలిలోనూ సభ్యుల సంఖ్య పెరుగుతుంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం పట్టుదలతో ఉన్నాయ్.నియోజకవర్గాల పునర్విభజన అనేది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠకు దారి తీస్తోంది. కొత్తగా 88 నియోజకవర్గాలు ఏర్పాటు చేస్తారనే ప్రచారంతో.. రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయ్. మరీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ స్థానాల్లో జరగబోయే మార్పులపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. ఆయా వర్గాలకు కొత్తగా రిజర్వ్ అయ్యే నియోజకవర్గాలపై.. ఇప్పటి నుంచే లెక్కలు కనిపిస్తున్నాయ్. యాడ్ అయ్యేది ఏంటి.. కోల్పోయేది ఏంటంటూ అంచనాలు వేసుకుంటున్నారు మరికొందరు నేతలు. ప్రస్తుతం చట్టసభల్లో ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు 7 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాల్లో.. మొత్తం 36 ఎస్సీ, ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలుగా ప్రకటించారు. ఇందులో 29 ఎస్సీలకు.. 7ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఐతే ఇప్పుడు డీలిమిటేషన్‌తో నియోజకవర్గాలు పెరిగితే.. రిజర్వ్‌డ్ స్థానాలు కూడా పెరుగుతాయ్.ఏపీలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 263కు చేరితే.. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు కూడా రెట్టింపు అయ్యే అవకాశం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ చట్ట ప్రకారం.. డీలిమిటేషన్ తర్వాత.. ఎస్సీలకు దాదాపు 45 స్థానాలు.. ఎస్టీలకు 12 స్థానాలు రిజర్వ్ అయ్యే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ప్రస్తుతం ఎస్సీలకు రిజర్వు చేసిన స్థానాలు.. దాదాపు ప్రతి జిల్లాలో ఉండగా.. గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రెండేసి స్థానాలు కేటాయించారు. ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలు ఎక్కువగా ఉత్తరాంధ్రకే పరిమితం చేశారు. పోలవరం జిల్లా పరిధిలోని రంపచోడవరం తప్ప.. మిగిలిన ఆరు ఎస్టీ నియోజకవర్గాలు ఉత్తరాంధ్రలోని పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లా పరిధిలోనే ఉన్నాయ్. ఇక అరకు పార్లమెంటు నియోజకవర్గానికి ఎస్టీలకు కేటాయించారు. ఐతే ఇప్పుడు డీలిమిటేషన్ ప్రతిపాదనలతో.. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో భారీ మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయ్.ఆంధ్రప్రదేశ్ పర్యాటకంఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలను ఆశిస్తున్న వాళ్లు.. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్న వాళ్లు.. డీలిమిటేషన్ పరిణామాలతో తీవ్ర ఉత్కంఠ అనుభవిస్తున్న పరిస్థితి. కొత్తగా 88 స్థానాలు రాబోతుండడంతో.. నియోజకవర్గాలముఖచిత్రంపూర్తిగా మారిపోవడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో నేతలు తమ అనువైన నియోజకవర్గాల ఏర్పాటు కోసం లెక్కలు వేసుకుంటున్నారు. తమకు పట్టున్న ప్రాంతాలను రిజర్వేషన్‌కేటగిరీలోపెట్టడాన్ని జీర్ణించుకోలేకపోతున్న కొందరు సీనియర్ నేతలు.. ఇప్పుడు తమ నియోజవర్గాన్ని రిజర్వేషన్ కేటగిరీ నుంచి తప్పించి జనరల్ చేసుకోవాలని.. ముందు నుంచే పావులు కదుపుతున్నారట. ఏమైనా.. నియోజకవర్గాల పునర్విభజన మొదలైతే.. రాబోయే రోజుల్లో రాజకీయం సరికొత్త మలుపులు తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

## తెలుగు రాష్ట్రాల్లో పవర్ ఫుల్ లీడర్స్

హైదరాబాద్, ఏప్రిల్ 1, తెలుగు రాష్ట్రాల నాయకులు మరోసారి తమ సత్తా చాటుకున్నారు. దేశంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించారు. ప్రఖ్యాత జాతీయ దినపత్రిక ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తాజాగా ప్రకటించిన 'ఎఇ 100': 2026 పేరుతో అత్యంత శక్తివంతమైన భారతీయుల జాబితాను ప్రకటించింది. అందులో తెలుగు ప్రముఖులకు చోటు దక్కింది. దేశ గమనాన్ని శాసించగల వందమంది ప్రముఖులతో రూపొందించిన ఈ జాబితాలో తెలుగు నేతలకు అగ్రతాంబూలం దక్కడం విశేషం. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ జాబితాలో ఉన్నారు. అందరికంటే మెరుగైన స్థితిలో ఏపీ సీఎం చంద్రబాబు ఉండడం విశేషం.దేశంలో అత్యంత శక్తివంతమైన వ్యక్తులను ఈ జాబితాలో చేర్చారు. అందులో ఏపీ సీఎం చంద్రబాబు 13వ స్థానంలో నిలవడం విశేషం. అత్యంత శక్తివంతమైన తెలుగు నాయకుడిగా ఆయన తన ఆధిపత్యాన్ని చాటుకున్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం, ఏపీ పునర్నిర్మాణంలో ఆయన చూపుతున్న చొరవ జాతీయ స్థాయిలో సైతం గుర్తింపు పొందింది. ఇక తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారారు సీఎం రేవంత్ రెడ్డి. ఆయన ఈ జాబితాలో 25వ స్థానంలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ తర్వాత అత్యంత ప్రభావశీలమైన నేతగా రేవంత్ గుర్తింపు సాధించారు. మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ వంటి సీనియర్లను వెనక్కి నెట్టి రేవంత్ రెడ్డి ఈ జాబితాలో ముందంజలో ఉండడం విశేషం.మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్68వ స్థానంలో నిలిచారు. మరోసారి తన గ్లామర్ ను నిరూపించుకున్నారు. జాతీయస్థాయిలో మంచి నాయకుడిగా గుర్తింపు పొందారు. కేంద్ర మంత్రి గింజరాపు రామ్మోహన్ నాయుడు సైతం 90 స్థానంలో నిలిచారు. కేంద్ర క్యాబినెట్లో తెలుగు రాష్ట్రాల నుంచి యువనేతగా ఎంపికైన ఆయన మంచి వాగ్ధాటితో ముందుకు సాగుతున్నారు. అయితే ఏపీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఒక్కరంటే ఒక్క నేతకు కూడా ఈ జాబితాలో స్థానం దక్కకపోవడం విశేషం. ఒకప్పుడు అద్భుత విజయంతో జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు సాధించారు జగన్మోహన్ రెడ్డి. కానీ ఇప్పుడు అదే స్థాయిలో ఓటమితో దారుణంగా దెబ్బతిన్నారు రాజకీయంగాను. అయితే ఒక జాతీయ పత్రిక ప్రకటించిన జాబితాలో ఆ రెండు పార్టీలకు ఇప్పుడు చోటు దక్కకపోవడం మాత్రం నిజంగా లోటు

# కవితతో వచ్చేదెవరు...

హైదరాబాద్, ఏప్రిల్ 1,కవిత కొత్త పార్టీ దాదాపు ఖాయమైపోయింది. ఆమె తన రాజకీయ ప్రయాణాన్ని ఒంటరిగానే మొదలు పెట్టడానికి సిద్ధమయ్యారు. మొదట్లో ఉగాది తర్వాత పార్టీ ఏర్పాటు చేస్తారని ప్రచారం జరిగింది. ఇటీవల ఆమె పార్టీకి సంబంధించిన కొన్ని వ్యవహారాలు లీగల్ ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. అయితే ఇప్పుడు ఆ సమస్యలు మొత్తం క్లియర్ కావడంతో రాజకీయ పార్టీ ఏర్పాటుకు కవిత శ్రీకారం చుట్టినట్టు కనిపిస్తోంది.కవిత రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్న క్రమంలో ఆమె వెంట ఎవరు వస్తారు.. ఆమెతో ఎవరు ఉంటారు.. ఆమె కోరుకున్నట్టుగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో రాజకీయ శున్యత కనిపిస్తోందా.. అనే ప్రశ్నలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. అయితే వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంది. అంతేకాదు.. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కేంద్రం స్పష్టం చేసిన నేపథ్యంలో కవిత ఏర్పాటు చేయబోయే పార్టీపై అందరి ఆసక్తి నెలకొంది. కవిత మహిళా రిజర్వేషన్ బిల్లు ఏర్పాటు చేయాలని.. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు చేశారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్షలు కూడా చేశారు. ప్రస్తుతం ఆమె ఏర్పాటు చేయబోయే పార్టీకి అధ్యక్షురాలుగా ఉన్న నేపథ్యంలో.. మహిళలకు ఆమె పెద్దపీట వేసే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే కవిత చేపట్టే ప్రతి ధర్నా.. నిరసన కార్యక్రమంలో ఆడవాళ్లు ఎక్కువగా కనిపిస్తున్నారు. పైగా రాజకీయాల్లోకి ఆడవాళ్లు రావాలని కవిత చాలా సంవత్సరాల నుంచే కోరుతున్నారు. అయితే తన పార్టీ నుంచి ఎక్కువగా ఆడవాళ్లకు అవకాశం కల్పించి.. మహిళా సాధికారతను చేతల్లో చూపిస్తారని తెలుస్తోంది.లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొని.. ఆ తర్వాత కోర్టు ద్వారా ఉపశమనం పొందిన కవిత.. ఇప్పుడు క్లీన్ ఇమేజ్ సాధించారు. తను మొదటి నుంచి చెబుతున్నట్టుగానే అదంతా కూడా కక్ష సాధింపు చర్య అని జనాలలోకి బలంగా తీసుకెళ్లారు. తద్వారా పులు కడిగిన ముత్యం లాగా తాను బయటికి వచ్చానని కవిత చెబుతున్నారు. అందువల్లే తాను రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. తన మానస పుత్రిక అయిన జాగృతిని పార్టీ పేరులో ఏర్పాటు చేస్తున్న కవిత.. రాజకీయ లక్ష్యాలను బలంగానే నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. కవిత రాజకీయ పార్టీ ఏర్పాటు చేయకముందు సింగరేణి నుంచి కొంతమంది కార్మిక సంఘం నాయకులు ఆమెకు మద్దతు పలికారు. ఆమెతో కలిసి ప్రయాణం చేస్తామని ప్రకటించారు. ఇక ఇటీవల కవిత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించినప్పుడు కొంతమంది నాయకులు ఆమెను కలిశారు. కవిత సపోర్ట్ తో ఇటీవల ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఓ మున్సిపాలిటీని నాయకులు కైవసం చేసుకున్నారు. ఆ తర్వాత వారు కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. ఇప్పుడు కవితతో ఎవరు వస్తారు.. ఎవరు ఆమెకు అండగా ఉంటారు.. పార్టీ నిర్మాణం.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు.. ఆమెకు అనుకూలిస్తాయా.. అనే ప్రశ్నలు ఇప్పుడు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. మరి వీటికి సమాధానం కవిత ఏ రూపంలో చెప్తారో చూడాల్సి ఉంది.

# మళ్లీ వాటర్ వార్...

హైదరాబాద్, కర్నూలు, ఏప్రిల్ 1, వాటర్ వార్. ఏపీ, తెలంగాణ మధ్య ఇది తెగని పంచాయితీ. ఒడవని లొల్లి. ప్రతీ ఏడాది ఒకటి రెండుసార్లు అయినా..నీళ్ల రగడ రచ్చ చేయడం కామన్. పైగా శ్రీశైలం డ్యామ్ నీళ్ల వివాదం మాత్రం నెక్స్ట్ లెవల్. రెండు రాష్ట్రాల బార్డర్‌లో ఉన్న శ్రీశైలం డ్యామ్ విషయంలో..ఏదో పేచీ ఉండనే ఉంటుంది. అయితే మీడియా ప్రకటనలు, లేఖలు రాసి నిరసనలు తెలుపుతూ వచ్చిన తెలంగాణ లీడర్లు ఈసారి ఓ అడుగు ముందుకేశారు. ఏకంగా శ్రీశైలం ప్రాజెక్టు మీద ధర్నా చేసేందుకు రెడీ కాగా..ఏపీ సర్కార్ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేయడంతో వాటర్ వార్ కాస్త చల్లబడింది. శ్రీశైలం ప్రాజెక్టు వివాదాలకు కేరాఫ్‌గా ఎందుకు మారింది? ఇంత జరుగుతున్న ఐఖీఓః ఎందుకు సైలెంట్‌గా ఉన్నట్లు?ఆంధ్రప్రదేశ్ పర్యాటకం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల లొల్లి మరోసారి వివాదాన్ని రాజేసింది. కృష్ణా జలాల విషయంలో ఏపీ తీరుపై తెలంగాణ ఎమ్మెల్యేలు కన్నెర్ర చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో వాటర్ డెడ్ స్టోరేజ్ కు పడిపోయినా..ఏపీ విద్యుత్ ఉత్పత్తి చేయడంపై తెలంగాణ లీడర్లు గుర్రుగా ఉన్నారు. ప్రతీసారి కేంద్రానికి, ఐఖీఓఃకి లేఖల ద్వారా ఫిర్యాదు చేసే తెలంగాణ..ఈ సారి కాస్త సీరియస్‌గా రియాక్ట్ అయింది. ఏపీతో అమీతుమీ తేల్చుకునేందుకు ఏకంగా శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర ధర్నా చేసేందుకు రెడీ అయ్యారు నేతలు. లాస్ట్ మినిట్‌లో ఏపీ సర్కార్ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేయడంతో.. తెలంగాణ నేతలు ధర్నా ఆలోచనను విరమించుకున్నారు.కృష్ణా జలాల విషయంలో ఏపీ, తెలంగాణ మధ్య ఎప్పటినుంచో వివాదం నడుస్తూనే ఉంది. రాష్ట్ర విభజన నాటి నుంచి వాటర్ వార్ ఇంకో టర్న్ తీసుకుంది. రాష్ట్ర విభజన సందర్భంగా కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు తాత్కాలిక కేటాయింపులు చేశారు. 811 టీఎంసీల నికర జలాలలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చేశారు. 2014లో తాత్కాలిక కేటాయింపులు చేసినా..ఇప్పటికీ అవే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 43 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రాజెక్టు మొత్తం 885 అడుగులు ఉంటే..ప్రస్తుతం 824 అడుగులకు నీటిమట్టం పడిపోయింది. ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజ్‌కు పడిపోయింది.డెడ్ స్టోరేజ్‌కు దగ్గరపడితే.. సమ్మర్‌లో తాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకోవాలని..ఉమ్మడి రాష్ట్రంలోనే ఒక నిర్ణయం తీసుకుని దాని ప్రకారమే నడుచుకుంటున్నారు. జీవో కాని ఈ కండీషన్‌ను ఖతం పట్టించి..ఏపీ కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. ఎడమగట్టు నుంచి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేసినా..ఏపీ మాత్రం కుడివైపు నుంచి కంటిన్యూ చేస్తోంది. ఇలాగే చేస్తే మునుముందు ఇబ్బందులు తప్పవని..ఉమ్మడి పాలమూరు జిల్లా నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం విద్యుత్‌శాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..ఏపీ ప్రభుత్వ పెద్దలకు ఫోన్ చేసి చెప్పారు. కానీ ఏపీ అలాగే విద్యుత్ ఉత్పత్తి చేయడంతో.. ఉమ్మడి పాలమూరు నేతలు ఆందోళన బాట పట్టాలని డిసైడ్ అయ్యారు.శ్రీశైలం నుంచి ఏపీ అలాగే విద్యుత్ ఉత్పత్తి చేస్తే..కల్వకుర్తి ఆయకట్టుకు నీరు ఆగిపోయే ప్రమాదం ఉంది. యాసంగి పంట చివరి దశకు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు నీరు ఇవ్వకపోతే..రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కనీసం 15 రోజుల పాటు కల్వకుర్తి ఆయకట్టుకు నీరు అందించాలంటే.. ఏపీ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం తరఫున చేసిన వినతికి ఏ మాత్రం స్పందించకపోవడంతో..ఏకంగా శ్రీశైలం ప్రాజెక్టు దగ్గరే ఆందోళన చేయాలని డిసైడ్ అయ్యారు. ఏకంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మేఘారెడ్డి, రాజేశ్ రెడ్డిలు శ్రీశైలం డ్యామ్ మీద ధర్నా చేయాలని నిర్ణయించారు. చివరి నిమిషంలో ఏపీ విద్యుత్ నిలిపేయడంతో ఆందోళనను విరమించుకున్నారు. ఈ పరిస్థితి మరోసారి పునరావృతం అయితే..డ్యామ్ పైన వంటవార్పు చేస్తామని హెచ్చరించారు.అయితే ఏపీ, తెలంగాణ మధ్య నీళ్ల వివాదం ధర్నాలకు వెళ్తున్నా.. వివాదాలను అదుపు చేయాల్సిన కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు సైలెంట్ గా ఉండటం చర్చనీయాంశంగా మారింది. శ్రీశైలం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజ్ కు పడిపోయినా..ఏపీ విద్యుత్ ఉత్పత్తి చేస్తుంటే ఐఖీఓః చూస్తూ ఉండిపోయిందని తెలంగాణ నేతలు ఫైర్ అవుతున్నారు. అందుకే ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు స్వయంగా రంగంలోకి దిగారు. ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జున సాగర్ విషయంలో కృష్ణా బోర్డు ఇకనైనా నిబంధనలు పాటించేలా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. బోర్డు ఇలాగేమౌనంగాఉంటే..తమదైన శైలిలో ఆందోళన బాటపడుతామంటూ పాలమూరు జిల్లా నేతలు గట్టి ఇండికేషన్ ఇచ్చారు. ఈ నీళ్ల లొల్లి ఎప్పుడు తెగుతుందో? కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు పంచాయితీని తెంపుతుందో లేదో చూడాలి మరి.

# పాతబస్తీలో హైడ్రా భారీ ఆపరేషన్

## క్రీడామైదానంలో అక్రమ కట్టడాల తొలగింపు

## 5 నిర్మాణదశలో ఉన్న భవనాల కూల్చివేత

## రూ. 100 కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా

హైదరాబాద్, ఏప్రిల్ 01: పాతబస్తీ మైలర్దేవుపల్లిలో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. 6500 గజాల క్రీడమైదానాన్ని కాపాడింది. దీని విలువ రూ. 100 కోట్లవరకు వుంటుందని అంచనా. హెచ్ఎండియే అనుమతి పొందిన లేఔట్లో స్పష్టంగా క్రీడామైదానం అని పేర్కొన్నా ఆక్రమణలకు తెగబడిన వారికి కూల్చివేతలతో బుద్ధి చెప్పింది.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలార్దేవుపల్లి విలేజ్ శాస్త్రిపురం కాలనీలో హైడ్రా బుధవారం భారీ ఆపరేషన్ నిర్వహించింది. 188 ఎకరాల హుడా అనుమతి పొందిన లేఔట్లో క్రీడాస్థలం కోసం కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా తొలగించింది. జీ ప్లస్ 3 అంతస్తుల నిర్మాణ దశలో ఉన్న భవనాలు ఐదింటిని హైడ్రా తొలగించింది. మరో రెండు సింగిల్ రూమ్ నిర్మాణాలను తొలగించింది. 1800 ల ప్లాట్లకు పైగా ఉన్న ఈ లేఔట్ ప్రకారం 6500 గజాల స్థలాన్ని ప్లే గ్రౌండ్ కోసం కేటాయించారు. క్రీడస్థలానికి కేటాయించిన స్థలం అని తెలిసి కూడా గత 3 సంవత్సరాలుగా నోటరీ మీద స్థానికంగా ఉన్న కబ్జాదారులు ప్లాట్లుగా అమ్మేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. జీహెచ్ఎంసి గతంలో నోటీసులు కూడా ఇచ్చింది. 2024లో కూల్చివేతలు చేస్తామని ఆర్డర్లు కూడా జారీ చేసింది. అయినా పట్టించుకోకుండా అక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయి. యిదే విషయమై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు జీహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించింది. లేఔట్ ప్రకారం క్రీడాస్థలం కోసం కేటాయించిందని నిర్ధారణ చేసుకుంది. నిర్మాణాలు చేపట్టవద్దని వెంటనే హైడ్రా హెచ్చరించింది. బుధవారం ఉదయం ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 5 నిర్మాణంలో ఉన్న భావనలతో పాటు రెండు చిన్న గదులతో నిర్మించిన వాటిని తొలగించింది. ఇంకో రెండు భవనాల్లో ఇప్పటికే నివాసాలు ఉండడంతో వాటిని మినహాయించింది. క్రీడామైదానం అందుబాటులోకి రావడంతో శాస్త్రిపురం కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆక్రమణలు అడ్డుకుంటే భయపెట్టారని.. హైడ్రా రావడంతో క్రీడాస్థలం కాపాడుకోగలిగామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించిందని సంతోషం వ్యక్తం చేశారు ఇక్కడ కబ్జా చేసిన వాళ్లు సామాన్యులు కాదని.. అడ్డుకున్నవాళ్లను బెదిరించారని తెలిపారు.

# అడకత్తెరలో పోక చెక్కలో అమెరికా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1, (న్యూస్ పల్స్) ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తోందని ఆరోపిస్తూ డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై యుద్ధం ప్రకటించాడు. కానీ ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌ను కూలదోయడం అమెరికా దీర్ఘకాలిక లక్ష్యం. వివిధ జాతి, మత వర్గాలను రెచ్చగొట్టి, అంతర్గత అస్థిరత సృష్టించాలని వాషింగ్‌టన్ ఎత్తులు వేసింది. కానీ, ఆ ప్రణాళికలు వికటించి, అమెరికా తాను సృష్టించిన సంక్షోభంలో తానే చిక్కుకుపోయింది.

ఇప్పుడు ముందుకు సాగలేక.. వెనక్కి రాకపోలేక నానా తంటాలు పడుతోంది.ఇరాన్ జనాభాలో సుమారు 10 శాతం ఉండే కుర్దులు, ఇస్లామిక్ పాలనకు వ్యతిరేకంగా దశాబ్దాలుగా పోరాడుతున్నారు. సిరియాలో ఐఎస్ఐఎస్‌ను ఎదుర్కొనేందుకు అమెరికా సైన్యమే వీరికి శిక్షణ ఇచ్చింది.

ఆ అనుభవంతో కుర్దిష్ పెష్మెర్గా (మృత్యుదళం) ఇరాన్ సరిహద్దులు దాటి భూతల యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉంది. తుర్కియే, ఇరాన్ మధ్య నలిగిపోయిన కుర్దులు, ఈ దాడుల్లో పాల్గొంటే తమకు భారీ ప్రతిఫలం దక్కుతుందని ఆశించింది. కుర్దిష్ గ్రూపులు ఇరాన్‌పై పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇరాక్‌లో ఉన్న కుర్దిష్ దళాలు ఇరాన్‌లోకి చొరబడేందుకు ఆయుధ విభాగాలను సిద్ధం చేస్తున్నాయి.పాకిస్తాన్‌పై దీర్ఘకాలిక పోరాటం చేస్తున్న బలూచ్‌లను కూడా అమెరికా వాడుకోవాలని చూస్తోంది. గతంలో 'సీపెక్' ప్రాజెక్టును వ్యతిరేకించి, చైనా ఇంజినీర్లపై దాడులు చేసిన బలూచ్‌లు, అమెరికా మద్దతును ఆశిస్తున్నారు. కానీ, బలూచ్‌లకు హామీ ఇస్తే పాకిస్తాన్‌ను దూరం చేసుకోవాల్సి వస్తుంది. ఇజ్రాయెల్‌కు మాత్రం ఈ సమస్య లేదు, అయితే భూతల యుద్ధం ప్రారంభమైతే మొత్తం ప్రాంతం గందరగోళానికి గురయ్యే ప్రమాదం ఉంది.ఇరాన్ విషయంలో అమెరికా ప్రాథమికంగా భావించిన దానికి విరుద్ధంగా పరిస్థితులు మారాయి.. సుప్రీంలీడర్ మరణంతో ఇరాన్ విచ్ఛిన్నమవుతుందని, అసంతృప్తితో ఉన్న ప్రజలు వీధుల్లోకి వస్తారని, కుర్దులు, బలూచ్‌లు తిరగబడితే సులభంగా గెలుస్తామని అమెరికా అంచనా వేసింది. కానీ ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. యుద్ధం కారణంగా ప్రజల్లో ఐక్యత పెరిగింది. అంచనాలు తలకిందులు కావడంతో అమెరికా ఇప్పుడు తక్కువ నష్టంతో బయటపడలేని సంకట స్థితిలో ఉంది.యుద్ధానికి ముందు ప్రజాదరణ కోల్పోయిన ఇరాన్ ప్రభుత్వం యుద్ధం మొదలైన తర్వాత జాతీయ భావోద్వేగాన్ని రెచ్చగొట్టి ప్రజల మద్దతును సంపాదించుకుంది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జీసీ) స్థానిక మత కేంద్రాల నుంచి సైనికులను చేర్చుకుంటూ, భూభాగంపై గట్టి పట్టును కొనసాగిస్తోంది. అమెరికా నిఘా నివేదిక కూడా ఇరాన్ ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి లేదని నిర్ధారించింది.అమెరికా ఇరాన్‌లో చేస్తున్న పొరపాటు, నాడు అఫ్గానిస్తాన్‌లోనూ చేసింది. అఫ్గాన్‌లో హజారాలను శిక్షణ ఇచ్చి తాలిబన్‌లకు వ్యతిరేకంగా ఉసిగొల్పింది. వాళ్లు 20 ఏళ్లు పరస్పరం దాడులు చేసుకున్నారు. చివరికి అమెరికా వెనుదిరిగి, తాలిబన్‌లతోనే ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు ఇరాన్‌లో అమెరికా పరిస్థితి ఇలాగే కనిపిస్తోంది.అమెరికా, ఇజ్రాయెల్ తమ సొంత సైన్యాలను పంపించాలనుకున్నా, నిపుణులు దీనిని వ్యూహాత్మకంగా తప్పుడు ఎత్తుగడగా భావిస్తున్నారు.

ఇరాన్ సంక్లిష్ట పర్వత, ఎడారి భౌగోళిక పరిస్థితులు, స్థానిక జనాభా మద్దతు లేకపోవడం, ఐఆర్‌జీసీ బలమైన నెట్‌వర్క్ కలిగి ఉండడం, హార్మూజ్ జలసంధి మూసివేత ముప్పు అమెరికాను భయపెడుతున్నాయి.మొత్తంగా ఇప్పుడు అమెరికా ముందుకూ కదల్లేక, వెనక్కి వెళ్లలేని పరిస్థితిలో ఉంది. ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తే, ప్రాంతీయ యుద్ధం తప్పదు. వెనుదిరిగితే, అంతర్జాతీయ ప్రతిష్ట దెబ్బతింటుంది. ఇప్పటికే ఆయిల్ ధరలు పెరిగి, అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. ఇజ్రాయెల్‌తో వ్యూహాత్మక భేదాలు తలెత్తుతున్నాయి. తప్పుడు అంచనాలపై నిర్మించిన వ్యూహం ఇలా కుప్పకూలింది.

# ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్న మంత్రి కందుల దుర్గేష్

విజయవాడ మంత్రి గురువారం ఉదయం ఢిల్లీలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్తో భేటీ కానున్నారు. పెండింగ్ లో ఉన్న పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టులపై చర్చించనున్నారు. రూ. 430 కోట్ల విలువైన కేంద్ర పర్యాటక ప్రాజెక్టుల పురోగతిపై కేంద్రానికి వివరించనున్నారు. రాష్ట్రానికి మరో 9 కొత్త పర్యాటక ప్రాజెక్టులు కావాలని ప్రతిపాదించనునారు. స్వదేశ్ దర్శన్ 2.0, ప్రసాద్ , శాస్కి పథకాల కింద ఐకానిక్ పర్యాటక కేంద్రాల అభివృద్ధి , ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ల బలోపేతంపై కేంద్రానికి డీపీఆర్ లు సమర్పిస్తారు. గతంలో కీలకమైన పర్యాటక, సాంస్కృతిక ప్రాజెక్టుల ఆమోదం కోసం తీవ్ర ప్రయత్నాలు.. ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో వాటిని సాధించే దిశగా ప్రయత్నాలు ముమ్మరం మంత్రి దుర్గేష్ చేసారు.

ప్రసాద్ స్కీమ్ క్రింద రూ.48.95 కోట్లతో ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాలోని శ్రీ గృహ మల్లేశ్వర స్వామి ఆలయం,రూ.36 కోట్లతో కోరుకొండలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, రూ.120 కోట్లతో వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానాలకి నిధులు కోరనున్నారు

# రోడ్డు మీద యువకుడి వీరంగం

నర్సాపురం నడి రోడ్డుపై జై జనసేన అంటూ యువకుడు వీరంగం సృష్టించాడు. రోడ్డుపై వెళ్తున్న వాహనాలను ఆపి బెదిరింపులకు గురిచేసారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై దాడికి దిగాడు. యువకుడు నర్సాపురం జనసేన పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ అని సమాచారం

# తెలంగాణలో క్యాన్సర్ డేంజర్ బెల్స్

## కొత్తగా 46,762 క్యాన్సర్ కేసులు

హైదరాబాద్, ఏప్రిల్ 1, తెలంగాణలో క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా వేగంగా విస్తరిస్తోంది. క్యాన్సర్ బాధితుల సంఖ్య ప్రతి ఏడాది వేలల్లో పెరుగుతున్నా.. ముందస్తు పరీక్షల పట్ల ప్రజల్లో అవగాహన లోపించడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై తెలంగాణ క్యాన్సర్ బర్డెన్ ప్రొఫైల్-2026 పేరుతో ఐసీఎంఆర్ విడుదల చేసిన తాజా నివేదికగ్భ్రాంతికర నిజాలను వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలో క్యాన్సర్ కేసులు ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్నాయని నివేదికలో తెలిపారు. ప్రతి ఏటా వేల సంఖ్యలో కొత్త కేసులు వెలుగుచూస్తున్నాయని.. అయినా వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించే స్క్రీనింగ్ పరీక్షల రేటు మాత్రం అత్యల్పంగా ఉందన్నారు. నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో 30-49 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న మహిళల్లో కనీసం 4 శాతం మంది కూడా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం లేదు. ఇది వేలాది మంది ప్రాణాలను ముప్పులోకి నెడుతోంది.మహిళల్లో అత్యంత సాధారణంగా కనిపించే రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ రేటు కేవలం 0.3 శాతంగానే ఉందని నివేదిక వెల్లడించింది. అలాగే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు 3.3 శాతం, నోటి క్యాన్సర్ పరీక్షలు 2.5 శాతం మంది మహిళలు మాత్రమే చేయించుకుంటున్నారు. పురుషుల్లో కేవలం 2.6 శాతం మంది మాత్రమే నోటి క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నారు. నిమ్స్‌తో పాటు మరో 10 హాస్పిటల్స్ నుంచి సేకరించిన గణాంకాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. 2026 చివరి నాటికి తెలంగాణలో కొత్తగా 46,762 క్యాన్సర్ కేసులు నమోదవుతాయని అంచనా. ఇందులో పురుషులు 21,252 మంది కాగా.. మహిళలు 25,510 మంది ఉన్నారు. 2030 నాటికి ఈ సంఖ్య ఏడాదికి 47,314కు చేరుతుందని అంచనా వేస్తున్నారు.ఇక గడిచిన దశాబ్ద కాలంలో క్యాన్సర్ కేసుల సంఖ్య 30 శాతం పెరిగింది. 2015లో 40,177గా ఉన్న కేసులు, 2024 నాటికి 52,334 కు చేరడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మహిళల్లో ప్రతి లక్ష మంది జనాభాకు 183.8 మంది క్యాన్సర్ బారిన పడుతుండగా.. పురుషుల్లో ఈ రేటు 141.9గా ఉంది. రాష్ట్రంలో నమోదవుతున్న క్యాన్సర్లలో పొగాకు వాడకం వల్ల వచ్చే కేసులే ఎక్కువగా ఉన్నాయి. పురుషుల్లో 58.8 శాతం, మహిళల్లో 29.7 శాతం క్యాన్సర్లు పొగాకు వల్లే వస్తున్నాయి. ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తులు, గొంతు క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయి. దీనికి తోడు ఊబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులు కూడా క్యాన్సర్ ముప్పును పెంచుతున్నాయి. మహిళల్లో పీసీఓడీ, హార్మోన్ల సమస్యలు కూడా క్యాన్సర్‌కు దారితీస్తున్నాయి.ముందస్తు పరీక్షలు చేయించుకోకపోవడం వల్లే చాలా మంది రోగులు వ్యాధి ముదిరిన తర్వాత ఆస్పత్రులకు వస్తున్నారని ఓజెపి క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్లు పేర్కొంటున్నారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేసే అవకాశం ఉన్నప్పటికీ.. ఆలస్యం కావటం వల్ల చికిత్స క్లిష్టతరంగా మారుతోందన్నారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా స్క్రీనింగ్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని.. పొగాకు నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఇద్దరు దొంగలను పట్టుకున్న స్థానికులు

ఖమ్మం నేలకొండపల్లి మండలం పైనంపల్లి లో ఓ ఇంట్లో చోరీ జరిగింది. బ్రహ్మచారి కుటుంబ సభ్యులు ఆరుబయట నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో ఇంట్లో కి చొరబడిన నలుగురు దొంగలు యాభై తులాల వెండి, బంగారు చెవి దిద్దులు, సెల్ ఫోన్ చోరీ చేశారు.అలికిడి విని నిద్రలేచిన బాధితుడు కేకలు వేయడంతో స్థానికులు అక్కడకు చేరుకుని దొంగలను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఇద్దరు దొంగలు దొరకగా మరో ఇద్దరు పరారయ్యారు.పట్టుకున్న దొంగలను నేలకొండపల్లి పోలీసులకు అప్పగించారు.

# టార్గెట్ కౌశిక్ రెడ్డి...

## బిగుస్తున్న ఉచ్చు



కరీంనగర్, ఏప్రిల్ 1,కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంపై వివాదాస్పద, మతపరమైన వ్యాఖ్యలు చేసిన కేసులో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్ 4న విచారణకు రావాలని ఆదేశించింది. ఈ నోటీసులపై స్పందించిన కౌశిక్ రెడ్డి.. ఇది రాజకీయ కక్ష సాధింపు అని తన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడం సరికాదని రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదని.. ప్రజల తరఫున తన పోరాటం ఆపనని ఆయన స్పష్టం చేశారు.హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి చిక్కులు తప్పటం లేదు. ఇప్పటికే అసెంబ్లీలో కడియం శ్రీహరిని బెదిరించారన్న ఆరోపణలతో ఆయనపై చర్యలకు ప్రభుత్వం సిద్ధమైంది. తాజాగా.. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు జారీ చేసింది. వచ్చే నెల ఏప్రిల్ 4న హైదరాబాద్‌లోని సీఐడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి 29న వీణవంక మండలంలో జరిగిన మినీ మేడారం జాతర సందర్భంగా బందోబస్తులో ఉన్న పోలీసులకు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు తనను, తన కుటుంబాన్ని జాతర వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నారని కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.కరీంనగర్ సీపీ గౌస్ ఆలంను ఉద్దేశించి ఆయన మతంపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ తర్వాత ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఈ క్రమంలోనే సీఐడీ అధికారులు తాజాగా నోటీసులు జారీ చేసారు. ఏప్రిల్ 4న జరిగే విచారణలో కౌశిక్ రెడ్డి వివరణ తీసుకోనున్నారు. గత కొంతకాలంగా అధికార పక్షంపై నిప్పులు చెరుగుతున్న కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు రావడం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ఇది కక్షపూరిత చర్య అని బీఆర్ఎస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ మాత్రం చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని అంటోంది.ఈ నోటీసులపై పాడి కౌశిక్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ప్రశ్నించే గొంతును అణచలేరని.. ప్రజల కోసం తన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఏ తప్పు చేయకపోయినా నోటీసులు పంపారని.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. తాను వెనక్కి తగ్గేది లేదని ట్వీట్ చేశారు. 'ఏ తప్పు చేయకపోయినా ఏదో ఒక విధంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో నాకు, నా కుటుంబానికి, మా ఃఖీూ కుటుంబ సభ్యులకు అఎఆ నోటీసులు ఇవ్వడం ఎంతో బాధ కలిగించింది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాననే కారణంతో నా కుటుంబ సభ్యులను ,మా ఃఖీూ కుటుంబ సభ్యులను ఇలా బెదిరింపులకు గురిచేయడం తగునా? రాజకీయాలు నాపై చేయండి.. కానీ నా కుటుంబాన్ని, మా ఃఖీూ కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు న్యాయం?రేవంత్ రెడ్డి గారు.. నన్ను లక్ష్యంగా చేసుకోండి.. నాపై కేసులు పెట్టండి.. నాకు నోటీసులు ఇవ్వండి.. కానీ నా కుటుంబాన్ని, నా ఃఖీూ కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టడం మాత్రం బాధాకరం. అయినా సరే.. నన్ను ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. నేను వెనక్కి తగ్గను. మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు.. ప్రజల తరఫున మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాను. నిలదీస్తూనే ఉంటాను. ఇది నా వ్యక్తిగత పోరాటం కాదు. ప్రజల కోసం చేసే బాధ్యత. ప్రశ్నించే గొంతును అణచలేరు..ప్రజల కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.' అని కౌశిక్ రెడ్డి ట్వీట్ చేశారు.

# సమ్మర్ కు ముందే పడిపోతున్న భూగర్భ జలాలు

హైదరాబాద్., ఏప్రిల్ 1, హైదరాబాద్‌లో భూగర్భ జలాలు తగ్గడంతో నీటి ట్యాంకర్ల డిమాండ్ భారీగా పెరిగింది. మార్చిలోనే రోజువారీ ట్యాంకర్ల బుకింగ్స్ 8500 మార్కును చేరగా.. ఏప్రిల్ నాటికి ఇది 10 వేలకు చేరుతుందని జలమండలి అంచనా వేస్తోంది. గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ఐటీ ప్రాంతాల్లో బోర్లు ఎండిపోవడంతో ప్రైవేట్ ట్యాంకర్ల ధరలు పెరిగాయి. జలమండలి 1100 ట్యాంకర్లతో సరఫరాను ముమ్మరం చేసినప్పటికీ.. పెరుగుతున్న ఎండల దృష్ట్యా నీటి ఎద్దడి మరింత పెరిగేలా కనిపిస్తోంది.సమ్మర్ వచ్చిందంటే చాలు హైదరాబాద్ నగరంలో నీటి ఎద్దడి మె?దలవుతుంది. ఇది ప్రతి ఏడాది ఉండే తంతే. అయితే ఈసారి కాస్త ముందుగానే నగర ప్రజలకు నీటి కష్టాలు మె?దలయ్యాయి. నగరంలో వేసవి వేడి సెగలు మొదలవకముందే మంచినీళ్ల కష్టాలు ముదిరిపోయాయి. వాతావరణ మార్పులు, అడుగంటిపోతున్న భూగర్భ జలాల కారణంగా నగరవాసులు చుక్క నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

గత నెల రోజుల్లోనే నీటి ట్యాంకర్ల డిమాండ్ అనూహ్యంగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఫిబ్రవరి చివరలో రోజుకు సగటున 5 వేల ట్యాంకర్ల కంటే తక్కువ డిమాండ్ ఉండగా.. మార్చి నెలాఖరు నాటికి ఆ సంఖ్య 8,500కు చేరుకుంది. ఏప్రిల్ నాటికి ఈ డిమాండ్ రోజుకు 10 వేల ట్యాంకర్లకు చేరుకోవచ్చని జలమండలి అంచనా వేస్తోంది.ముఖ్యంగా హైదరాబాద్ నగరం పశ్చిమ భాగంలోని ఐటీ కారిడార్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, నిజాంపేట వంటి ప్రాంతాలతో పాటు ఉప్పల్, మల్కాజిగిరి, అమీర్‌పేట ఏరియాల్లో 50 శాతానికి పైగా బోర్లు అడుగంటిపోయాయి. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్‌లు, విల్లాలు ఇప్పుడు పూర్తిగా ట్యాంకర్ల మీదే ఆధారపడుతున్నాయి. హాస్టళ్లు, వాణిజ్య సముదాయాల్లో నీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో నిత్యం బోర్లపైనే ఆధారపడే వీరంతా ఇప్పుడు నీటి కోసం అల్లాడుతున్నారు. జలమండలి నిబంధనల ప్రకారం 24 గంటలకు ఒకసారి మాత్రమే ట్యాంకర్ బుక్ చేసుకునే అవకాశం ఉండటంతో.. ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్ల వైపు మొగ్గు చూపుతున్నారు.డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్యాంకర్ల నిర్వాహకులు ధరలను భారీగా పెంచేశారు. గతం కంటే ఒక్కో ట్యాంకర్‌పై రూ. 200 నుండి రూ. 500 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. దూరం, అవసరాన్ని బట్టి రేట్లను ఇష్టానుసారంగా నిర్ణయిస్తున్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా జలమండలికి చెందిన 1,100 ట్యాంకర్లు 140 ఫిల్లింగ్ పాయింట్ల ద్వారా నిరంతరాయంగా నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ, పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడం సవాలుగా మారింది. ఏప్రిల్, మే నెలల్లో ఈ కష్టాలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండటంతో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.కాగా, కొందరు ప్రైవేట్ ట్యాంకర్ యజమానులు అనధికారికంగా జలమండలి అధికారిక లోగోను వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అలా లోగో వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి హెచ్చరించారు. ఇటీవల కొందరు ప్రైవేట్ బోర్‌వెల్ ట్యాకర్ల ఆపరేటర్లు లోగో, బ్రాండ్‌ను వినియోగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఇలా చేయటం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా మోసపూరిత చర్యగా గుర్తిస్తామన్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా భావించి లోగో దుర్వినియోగం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జలమండలి ఎండీ హెచ్చరించారు.

# కొత్తగూడెం కేంద్రంగా డివిజన్ ...

ఖమ్మం, ఏప్రిల్ 1, కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎంపీలు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్రలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్తగూడెం రైల్వేస్టేషన్ తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లకు రాకపోకలు సాగించే రైళ్లకు కూడలిగా మారినందున దాన్ని ప్రధానకేంద్రంగా మార్చాలన్నారు. కొత్తగూడెంకు బ్రిటిష్‌పాలన నుంచి చారిత్రక నేపథ్యం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ఇక్కడి నుంచి బొగ్గు రవాణా జరిగేదని.. సింగరేణి కాలరీస్‌కు ఇప్పుడు ఇది ఒక ప్రధాన కేంద్రంగా మారిందన్నారు.గూడ్స్ ట్రైన్ల రవాణా ద్వారా భారతీయ రైల్వేకు అత్యధిక ఆదాయం సమకూరుస్తున్న ప్రాంతాల్లో కొత్తగూడెం ఒకటి అన్నారు.

కొత్తగూడెం-కిరండోల్, మల్కన్‌గిరి-భద్రాచలం, కొత్తగూడెం-సత్తుపల్లి-కొవ్వూరు, జునాగఢ్-మల్కన్‌గిరి-భద్రాచలం లింకులతో ఈ స్టేషన్ నాలుగు రాష్ట్రాల ప్రధాన కూడలిగా మారిందని వెల్లడించారు. 2032 నాటికి వందేళ్లు పూర్తిచేసుకోబోతున్న ఈ స్టేషన్‌కు తగిన గుర్తింపు ఇవ్వాలని స్థానిక ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నారని గుర్తు చేశారు. శతవసంతాల గుర్తుగా కొత్తగూడెం కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని ఎంపీలు కేంద్రమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో వెల్లడించారు.కాగా, కొత్తగూడెం కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంత సామాజిక, ఆర్థిక ముఖచిత్రం గణనీయంగా మారుతుందని నిపుణులు వెల్లడిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతం సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉండటం వల్ల పరిపాలనాపరమైన నిర్ణయాల్లో జాప్యం జరుగుతోందని... కొత్తగూడెం కేంద్రంగా డివిజన్ ఏర్పాటైతే ఈ ప్రాంతానికి స్వయంప్రతిపత్తి లభించి, రైల్వే మౌలిక సదుపాయాల కల్పన వేగవంతమవుతుందని చెబుతున్నారు. సింగరేణి కాలరీస్, కె.టి.పి.ఎస్, ఐటిసి వంటి భారీ పరిశ్రమలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని... బొగ్గు రవాణా ద్వారా రైల్వేకు వచ్చే భారీ ఆదాయం ఇక్కడి అభివృద్ధికి తిరిగి వినియోగించబడే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.స్థానిక ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త రైళ్లను ప్రారంభించేందుకు, రైళ్ల సమయాలను క్రమబద్ధీకరించేందుకు వీలవుతుంది. భద్రాచలం వంటి పుణ్యక్షేత్రానికి దేశవ్యాప్త అనుసంధానం పెరుగుతుందని అంటున్నారు. డివిజనల్ కార్యాలయం ఏర్పాటుతో వందలాది మందికి ప్రత్యక్షంగా, వేలాది మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. స్థానిక వ్యాపారాలు పుంజుకుంటాయని చెబుతున్నారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే లైన్ల నిర్మాణం, స్టేషన్ల ఆధునీకరణ పనులు వేగంగా పూర్తవుతాయని.. కొత్తగూడెం రైల్వే డివిజన్ ఏర్పాటు కేవలం రవాణా సౌకర్యమే కాకుండా, వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్‌లా పనిచేస్తుందని అంటున్నారు.

# అజార్ కు అమాత్య ..యోగం ఉన్నట్టా.. లేనట్టా...

ఖమ్మం, ఏప్రిల్ 1, అజారుద్దీన్ మంత్రి పదవి ఉంటుందా.. ఊడుతుందా.. తెలంగాణ రాజకీయవర్గాల్లో జోరుగా వినిపిస్తున్న చర్చ ఇది. దీనికి కారణం.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఫైల్ ఇప్పటికీ పెండింగ్‌లో ఉండడమే ! ఏ చట్టసభల్లో సభ్యుడిగా లేకపోయినా.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా అజారుద్దీన్‌ను మంత్రిని చేసింది కాంగ్రెస్ సర్కార్. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ చేస్తూ రేవంత్ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ఆ ఫైల్ గవర్నర్ దగ్గరే ఉంది. మంత్రి పదవి కొనసాగాలంటే.. ఆరు నెలల్లోగా శాసనసభ లేదా శాసన మండలిలో అజారుద్దీన్‌కు సభ్యత్వం తప్పనిసరి. ఐతే వచ్చే నెల 30వ తేదీతో.. ఆయన మంత్రి పదవి చేపట్టి ఆరు నెలలు ముగుస్తుంది. ఇంకా 30 రోజులు మాత్రమే టైమ్ ఉండటంతో.. ఇప్పుడేం జరగబోతుందనేది ఆసక్తి రేపుతోంది. గవర్నర్ దగ్గర ఫైల్ ఇలానే పెండింగ్‌లో ఉంటే పరిస్థితి ఏంటనే చర్చ జరుగుతోంది. ఐతే దీనికి రేవంత్ సర్కార్ ప్లాన్ బీ సిద్ధం చేసిందనే టాక్ నడుస్తోంది.అక్టోబర్ 31న తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ రోజు నుంచి 6 నెలల లోపు చట్టసభల్లో సభ్యుడు కావాలి. అంటే ఏప్రిల్ 30లోపు ఆయన చట్టసభల్లో సభ్యుడు కావాలన్న మాట. నాలుగు నెలల కిందటే.. కేబినెట్ ఆమోదించి గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అజారుద్దీన్‌ను నామినేట్ చేసింది. ఐతే బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ సుప్రీంకోర్టులో కేసు వేశారు. దీంతో అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ ఫైల్‌ను గవర్నర్ పెండింగ్‌లో పెట్టారు. ఈ మధ్యే విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. మరోసారి గవర్నర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే.. హైకోర్టుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో అజారుద్దీన్ మంత్రి పదవి విషయంలో ఏం జరగబోతుందనే ఆసక్తి కనిపిస్తోంది.ఈ మధ్యే రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చారు. దీంతో మరోసారి గవర్నర్‌ను కలిసేందుకు సీఎం రేవంత్ సిద్ధం అవుతున్నారని తెలుస్తోంది. ఏప్రిల్ మొదటి వారం గవర్నర్‌తో భేటీ అయి.. అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరనున్నట్లు సమాచారం. మళ్లీ కోర్టుకు వెళ్తే ఆలస్యం అవడం తప్ప.. వచ్చే లాభం లేదని, వీలైనంత త్వరగా ఫైల్ క్లియర్ చేయాలని గవర్నర్‌ను ప్రభుత్వ పెద్దలు కోరనున్నారట. ఐతే సాంకేతిక కారణాలతో ఫైల్‌ను గవర్నర్ పెండింగ్‌లో పెడితే మాత్రం.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి గండం తప్పదనే వాదనలు వినిపిస్తున్నాయ్. దీంతో ప్రభుత్వ పెద్దలు ప్లాన్ ః అమలు చేసేందుకు రెడీ అవుతున్నారట. ఒకవేళ గవర్నర్ నుంచి సానుకూల స్పందన రాకపోతే.. అజారుద్దీన్ చేత రాజీనామా చేయించి.. మే రెండో వారంలో జరిగే కేబినెట్ విస్తరణలో మరోసారి అవకాశం కల్పించాలనే ఆలోచన చేస్తున్నారని టాక్.ఓవరాల్‌గా లాస్ట్ బాల్‌కు అజారుద్దీన్ సిక్స్ కొడతారా.. డకౌట్ అవుతారా అనేది గవర్నర్ నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది. ఇక అటు త్వరలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్నాయ్. ఇలాంటి సమయంలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి దూరం అయితే.. కాంగ్రెస్‌కు సమస్యగా మారే అవకాశం ఉంటుంది. దీంతో ఈ విషయంపై రేవంత్ సర్కార్ సీరియస్‌గా ఉంది. గవర్నర్ నిర్ణయం సానుకూలంగా లేకపోతే? ప్లాన్ ః అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది

# 2027 నాటికి మూమునూరు ఎయిర్ పోర్ట్

వరంగల్ , ఏప్రిల్ 1, హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోనే ప్రఖ్యాతి పొందింది. అయితే ఇప్పుడు తెలంగాణలోని మరో ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో మరోసారి విమాన రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించే అవకాశం ఉందని కొందరు అంటున్నారు. వరంగల్ జిల్లా మూమునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించి సాంకేతిక సహాయం అందించేందుకు వరంగల్ నీట్ కు ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బాధ్యతలను అప్పగించింది. ఇప్పటికే ఎయిర్పోర్ట్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణను పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయగా.. తదుపరి చర్యల్లో భాగంగా సాంకేతిక సహాయం తో పాటు సూపర్వైజింగ్ చేయాలని ప్రభుత్వం నీట్ ను కోరింది. దీంతో ఈ ఎయిర్పోర్ట్ పై ఇప్పుడు ఆసక్తిగా చర్చ సాగుతోంది.వరంగల్ జిల్లాలోని మూమునూరు లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి రూ. 850 కోట్లు అవసరం ఉండనుంది. ఇందులో ఆధునిక టెర్మినల్ భవనానికి, రహదారి ఏర్పాట్లకు, ట్రాఫిక్ కంట్రోల్ తో పాటు ఫైర్ సేఫ్టీ వంటి సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా 2027 చివరి నాటికి ఈ ఎయిర్పోర్ట్ నుంచి విమాన సర్వీసులు ప్రారంభించాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంది. అయితే ఈ ఎయిర్పోర్ట్ నిర్మాణంతో వరంగల్ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని కొందరు అంటున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో ఐటీ సెక్టార్ ఎదిగేందుకు ఆస్కారం ఎక్కువగా ఉందని చెబుతున్నారు. ఎయిర్పోర్ట్ నిర్మాణంతో ఇక్కడ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని అంటున్నారు.అలాగే ఇక్కడ మెగా టెక్స్టైల్ పార్క్ కూడా ఏర్పాటు కావడంతో ఇది అంతర్జాతీయంగా కనెక్ట్ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. ఇలా పరిశ్రమలు, కంపెనీలు ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని చెబుతున్నారు. ఉత్తర తెలంగాణలోని ఎయిర్పోర్ట్ ప్రత్యేకంగా నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.1930 లా కాలంలో ఈ ఎయిర్ పోర్టును ప్రారంభించారు. మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పై అజాం జాహి మిల్స్ వంటి పరిశ్రమల సహాయంగా దీనిని ఏర్పాటు చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ సైన్యం 1948 ఆపరేషన్ పోలో లో భాగంగా ఉపయోగించారు. 1959లో జవహర్లాల్ నెహ్రూ కూడా ఇక్కడ దిగినట్లు చరిత్ర తెలుపుతుంది. ఈ ఎయిర్పోర్టు పునరుద్ధరణకు 2025లో కేంద్రం ఆమోదం తెలిపింది. మొత్తం 950 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ ఎయిర్పోర్టులో దేశీయ విమాన సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

# రోడ్డు ప్రమాదంలో ప్రయాణికులకు గాయాలు

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మేకలగండి వద్ద జాతీయ రహదారిపై చంద్రపూర్ మహంకాళి దర్శనం కోసం 25 మంది భక్తులతో వెళ్తున్న ఐచర్ వాహనాన్ని లారీ వెనుక నుండి ఢీకొట్టింది... ప్రమాదంలో ఐచర్ వాహనంలో ప్రయాణిస్తున్న 10 మందికి గాయాలయ్యాయి..క్షతగాత్రులను ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించారు... అయితే గుడిహత్నూర్ మండలంలో జాతీయ రహదారిపై అత్యధిక ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లో ప్రమాదాలను తగ్గించటానికి పెద్ద మొత్తంలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు వివాదాస్పదం అవుతుంది... మేకలగండి నుండి సీతగొంది వరకు 15 వరకు ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లు ప్రమాదాలను తగ్గించడం ఏమిటో కానీ మరిన్ని ప్రమాదాలు జరిగేందుకు ఊతమిస్తున్నాయి అని జనం వాపోతున్నారు... స్పీడ్ బ్రేకర్ల వద్ద చిన్న వాహనాలు వేగాన్ని తగ్గిస్తుండగా , స్పీడ్ బ్రేకర్లను పట్టించుకుని పెద్ద వాహనాలు వేగాన్ని తగ్గించిన వాహనాలను వెనుక నుండి ఢీకొడుతున్నాయని , దీంతో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు స్థానికులు...

# నిర్లక్ష్య డ్రైవింగే ప్రమాదాలకు కారణం

ఖమ్మం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడమే కారణంగానే ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. నేలకొండపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ప్రజాపాలన,ప్రగతి ప్రణాలిక లో భాగంగా రోడ్డు భద్రత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కమిషనర్ సునీల్ దత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిమీద వెళ్లే కుటుంబ సభ్యులు జాగ్రత్తగా రమ్మని ప్రతి ఒక్కరూ సూచించాలన్నారు.లైసెన్స్, హెల్మెట్ లేకుండానే యువకులు డ్రైవింగ్ చేస్తున్నారన్నారు,ఎక్కువ ప్రమాదాలు జరగడానికి కారణం నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడమే కారణమని ఆయన తెలిపారు.ప్రమాదం జరిగినప్పుడు తోటి వారు వెంటనే స్పందించాలని ఆయన అన్నారు.పోలీసులు ఫైన్ వేసేది ప్రజల జీవిత భద్రత గురించే అని ఆయన తెలిపారు.ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోవద్దని ఆయన అన్నారు.

# నూతన కలెక్టర్ గా సాయి కాంత్ వర్మ

గుంటూరు జిల్లా కలెక్టర్ గా నూతన పదవీ బాధ్యతలు సాయి కాంత్ వర్మ స్వీకరించారు. కలెక్టర్ సాయికాంత్ వర్మ కి కార్యాలయంలోని వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ గుంటూరు. నామీద నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేర్చి ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాను.మన తెలుగు వారి కల, ఆంధ్రుల కల, రాజధానిని గుంటూరు జిల్లాలో నిర్మించుకోవడం, ఆ జిల్లాకు నేను కలెక్టర్గా రావడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.జిల్లాలోని నాయకులు అధికారులతో సఖ్యతగా ఉంటూ గుంటూరు జిల్లా అభివృద్ధికి పనిచేస్తానని తెలిపారు.

జిల్లాలో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని త్వరితిగతిన పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని చెప్పారు

# చికెన్ దుకాణాలు బంద్...

ఖమ్మం జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చికెన్ షాపులు బంద్ చేశారు పౌల్ట్రీ కంపెనీలో మర్జిన్ లు పెంచే వరకు నిరవారిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్ అసోసియేషన్ హెచ్చరించింది గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని పౌల్ట్రీ వాళ్ళు దుకాణాలకు కిలో కు 26రూ మార్జిన్ ఇచ్చేవారని ఇటీవల 16 రూ తగ్గించారని కేజీ చికెన్ మార్జిన్ 30రూ ఇవ్వాలని డిమాండ్ చేశారు మార్జిన్ పెంచే వరకు బందు కొనసాగుతుందని ప్రస్తుతం చికెన్ విక్రయాలు పై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్టు తక్కువ మర్జిన్ వల్ల వ్యాపారుల జీవన ఉపాధి సవాలుగా మారింద ని సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని దుకాణాల అద్దెలు కరెంటు బిల్లులు పని వారి జీతాలు నీటి ఖర్చులు లాభాలన్నీ పెద్ద వెళ్తున్నాయని రిటైల్ వ్యాపారస్తుల్ని ఆదుకొని మార్టిన్ పెంచాలని ఈ సందర్భంగా కోరారు, మరోవైపు చికెన్ దుకాణాలు బంద్ కావడంతో హోటళ్లపైన ప్రభావం పడింది

## ఇద్దరు దొంగలను పట్టుకున్న స్థానికులు

ఖమ్మం నేలకొండపల్లి మండలం పైనంపల్లి లో ఓ ఇంట్లో చోరీ జరిగింది. బ్రహ్మచారి కుటుంబ సభ్యులు ఆరుబయట నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో ఇంట్లో కి చొరబడిన నలుగురు దొంగలు యాభై తులాల వెండి, బంగారు చెవి దిద్దులు, సెల్ ఫోన్ చోరీ చేశారు.అలికిడి విని నిద్రలేచిన బాధితుడు కేకలు వేయడంతో స్థానికులు అక్కడకు చేరుకుని దొంగలను పట్టుకునే ప్రయత్నం చేశారు. ఇద్దరు దొంగలు దొరకగా మరో ఇద్దరు పరారయ్యారు.పట్టుకున్న దొంగలను నేలకొండపల్లి పోలీసులకు అప్పగించారు.

# రోడ్డు మీద యువకుడి వీరంగం

నర్సాపురం నడి రోడ్డుపై జై జనసేన అంటూ యువకుడు వీరంగం సృష్టించాడు. రోడ్డుపై వెళ్తున్న వాహనాలను ఆపి బెదిరింపులకు గురిచేసారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై దాడికి దిగాడు. యువకుడు నర్సాపురం జనసేన పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ అని సమాచారం

# ప్రభుత్వ ఆసుపత్రిలో 'శ్రీదేవి డ్రామా కంపెనీ'

### "రోగులు ఎటు పోతే మాకేంటి?... మా ఎంజాయ్ మేమే!"

### రోగుల మధ్య పదవి విరమణ సంబరాలు

### ఆసుపత్రి సిబ్బందిపై తీవ్ర విమర్శలు

భద్రాచలం, ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి, ఒక్కసారిగా వినోద వేదికగా మారింది.

భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నర్సింగ్ సూపరింటెండెంట్ పదవీ విరమణ వేడుక పేరుతో నిర్వహించిన కార్యక్రమం, రోగుల బాధలను పక్కన పెట్టిన "శ్రీదేవి డ్రామా కంపెనీ"లా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో సౌండ్ బాక్స్‌లు, మైక్‌లు పెట్టి పాటలు, సంబరాలతో హోరెత్తించడంతో సమీప వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శబ్ద కాలుష్యాన్ని భరించలేక కొందరు రోగులు అసహనం వ్యక్తం చేయగా, వారి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.ప్రశాంతమైన వాతావరణం అవసరమైన ఆసుపత్రిలో ఇలాంటి వేడుకలు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "రోగుల ప్రాణాల కంటే సంబరాలకే విలువ ఇస్తున్నారా?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మరోవైపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ సెలవులో ఉండటంతో, నియంత్రణ లేకుండా కార్యక్రమం సాగిందని సమాచారం. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న సిబ్బంది ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కొంతమంది నర్సులు ఆసుపత్రి యూనిఫాంలోనే ఉండటం గమనార్హం.

ఈ ఘటనపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కోటబొమ్మాళిలో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన

### పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

### లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళిలో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటించారు. పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గోన్నారు.

మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 5 కోట్ల మంది ప్రజల కల నేడు నెరవేరనుంది. అమరావతి ఏకైక రాజధానిగా చట్టబద్ధత కల్పించేందుకు బిల్లు పార్లమెంట్కు పంపించాం. నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి చట్టబద్ధత బిల్లు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారు. రాష్ట్ర రాజధాను విభజనపై అవగాహన లేనివారు డొల్లతనంగా మాట్లాడుతున్నారు. జగన్ కారణంగా దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిందని అన్నారు.

మూడు జిల్లాల నుంచి వచ్చిన ఉత్తరాంధ్ర ఉద్దండులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేసారు. పోర్టుకు 40 అనుమతులు ఇచ్చినా ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. జగన్ జంగిల్రాజ్ పాలన వల్లే వైసీపీ 11 సీట్లకు పరిమితమైంది. ఆచరణ సాధ్యం కాని హామీలతో జగన్ ప్రజలను మోసం చేశారు. మూలపేట పోర్టు చూసేందుకు 40 మందికి అనుమతిచ్చాం ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు.మళ్లీ వెళ్తామంటే అనుతిస్తాం కళ్లుకి కనిపించకపోతే భూతద్దాలు కూడా పంపిణీ చేస్తాం. ఉత్తరాంధ్ర ఉద్దందలు మంటూ చెప్పుకుంటున్న సీనియర్ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బోత్స సత్యనారాయణ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు.

# పాతబస్తీలో హైడ్రా భారీ ఆపరేషన్

## క్రీడామైదానంలో అక్రమ కట్టడాల తొలగింపు
## 5 నిర్మాణదశలో ఉన్న భవనాల కూల్చివేత
## రూ. 100 కోట్ల ఆస్తిని కాపాడిన హైడ్రా

హైదరాబాద్, ఏప్రిల్ 01: పాతబస్తీ మైలర్దేవుపల్లిలో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. 6500 గజాల క్రీడమైదానాన్ని కాపాడింది. దీని విలువ రూ. 100 కోట్లవరకు వుంటుందని అంచనా. ఊఎటజీ అనుమతి పొందిన లేఔట్లో స్పష్టంగా క్రీడామైదానం అని పేర్కొన్నా ఆక్రమణలకు తెగబడిన వారికి కూల్చివేతలతో బుద్ధి చెప్పింది.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలార్దేవుపల్లి విలేజ్ శాస్త్రిపురం కాలనీలో హైడ్రా బుధవారం భారీ ఆపరేషన్ నిర్వహించింది. 188 ఎకరాల హుడా అనుమతి పొందిన లేఔట్లో క్రీడాస్థలం కోసం కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా తొలగించింది. జీ ప్లస్ 3 అంతస్తుల నిర్మాణ దశలో ఉన్న భవనాలు ఐదింటిని హైడ్రా తొలగించింది. మరో రెండు సింగిల్ రూమ్ నిర్మాణాలను తొలగించింది. 1800 ల ప్లాట్లకు పైగా ఉన్న ఈ లేఔట్ ప్రకారం 6500 గజాల స్థలాన్ని ప్లే గ్రౌండ్ కోసం కేటాయించారు. క్రీడస్థలానికి కేటాయించిన స్థలం అని తెలిసి కూడా గత 3 సంవత్సరాలుగా నోటరీ మీద స్థానికంగా ఉన్న కబ్జాదారులు ప్లాట్లుగా అమ్మేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. ఉఊఓఅ గతంలో నోటీసులు కూడా ఇచ్చింది. 2024లో టవఎనీశ్రీతిబితినీని చేస్తామని బజూవజీనితినిణ ఆర్డర్లు కూడా జారీ చేసింది. అయినా పట్టించుకోకుండా అక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయి. యిదే విషయమై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు ఉఊఓఅ, రెవెన్యూ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించింది. లేఔట్ ప్రకారం క్రీడాస్థలం కోసం కేటాయించిందని నిర్ధారణ చేసుకుంది. నిర్మాణాలు చేపట్టవద్దని వెంటనే హైడ్రా హెచ్చరించింది. బుధవారం ఉదయం ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 5 నిర్మాణంలో ఉన్న భావనలతో పాటు రెండు చిన్న గదులతో నిర్మించిన వాటిని తొలగించింది. ఇంకో రెండు భవనాల్లో ఇప్పటికే నివాసాలు ఉండడంతో వాటిని మినహాయించింది. క్రీడామైదానం అందుబాటులోకి రావడంతో శాస్త్రిపురం కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే చర్యలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆక్రమణలు అడ్డుకుంటే భయపెట్టారని.. హైడ్రా రావడంతో క్రీడాస్థలం కాపాడుకోగలిగామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ కబ్జా చేసిన వాళ్లు సామాన్యులు కాదని.. అడ్డుకున్నవాళ్లను బెదిరించారని తెలిపారు.

# మూతపడ్డ చికెన్ దుకాణాలు

సికింద్రాబాద్.. సికింద్రాబాద్లోని పలు ప్రాంతాలలో చికెన్ దుకాణాలను మూసివేశారు.చికెన్ విక్రయదారులు బంద్ చేపట్టడంతో సికింద్రాబాద్ వ్యాప్తంగా మాంసం ?కాణాలు మూతపడ్డాయి. కంపెనీలు కమీషన్లు భారీగా తగ్గించడాన్ని నిరసిస్తూ తెలంగాణ చికెన్ సెంటర్ల అసోసియేషన్ ఈ బంద్కు పిలుపునిచ్చింది. అయితే వ్యాపారుల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో పలు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అసోసియేషన్ పిలుపుతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో చికెన్ షాపులు మూతపడ్డాయి.

# ఆర్ బీ కే కేంద్రంలో తాగుబోతుల హల్చల్
## మహిళ ఉద్యోగిపై దాడికి యత్నం




కౌతాళం లోని షాది ఖానాలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే) తాగుబోతుల అడ్డాగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నట్లు సమాచారం.ఆర్ బీ కే సహాయకురాలు మౌనిక రెడ్డి పై ఓ తాగుబోతు దాడికి యత్నించిన ఘటన కలకలం రేపింది.ఈ విషయాన్ని ఆమె కూటమి నాయకులు వెంకటపతి రాజుకు తెలియజేశారు. ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకటపతి రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయంలోనే మహిళలకు భద్రత లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆర్బీకే కేంద్రం తాగుబోతుల నిలయంగా మారడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే పోలీసులు స్పందించి మహిళా ఉద్యోగికి భద్రత కల్పించడంతో పాటు, దాడికి యత్నించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు రాజనందు, మండల ఉపాధ్యక్షుడు కురువ వీరేష్, గిరి, ముకన్న తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మెగా హెల్త్ చెకప్ క్యాంప్
## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




చిత్తూరు, ఏప్రిల్ 1: జిల్లాలోని జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేకంగా మాస్టర్ హెల్త్ చెకప్ శిబిరాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. అపోలో సహకారంతో జిల్లా అడ్మినిస్ట్రేషన్, ఐ అండ్ పిఆర్ విభాగం ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జిహెచ్హెచ్)లో ఈ శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులు తమ వృత్తి ఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గురువారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ శిబిరంలో జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ది అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఎఐఎంఎస్ఆర్), జిల్లా ప్రధాన ఆసుపత్రి (జిహెచ్హెచ్) అధికారులు వైద్య శిబిరానికి పగడ్బందీ ఏర్పాట్లు చేశారు.ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్, చర్మవ్యాధులు, చెవి-ముక్కు-గొంతు, కంటి వైద్య విభాగాల్లో నిపుణుల వైద్య సేవలు అందిస్తారు. మహిళల కోసం గైనకాలజీ పరీక్షలు, పిల్లల కోసం పీడియాట్రిక్ పరీక్షలు కూడా నిర్వహించనున్నారు. అదనంగా కంప్లీట్ బ్లడ్ కౌంట్, మూత్ర పరీక్ష, రక్తంలో చక్కెర పరీక్షలు, కిడ్నీ, లివర్ ఫంక్షన్ టెస్టులు, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహిస్తారు. అవసరాన్ని బట్టి ఎక్స్రే, అల్ట్రాసౌండ్ స్కాన్, ఈసీజీ, ఎకో పరీక్షలు నిర్వహిస్తారు. మహిళల కోసం మామోగ్రామ్, పాప్ స్మియర్ పరీక్షలు కూడా అందుబాటులో ఉంటాయి. జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ్ బి.జి. కోరారు.

# మరుసటి రోజు నిశ్చితార్ధం..యువకుడి మృతి

ఖమ్మం రేపు నిశ్చితార్థం వుంది. ఒక రోజు ముందు రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి చెందాడు. మద్దులపల్లి స్టేజ్ వద్ద రోడ్డు దాటుతున్న ప్రసాద్(28) అనే యువకుడిని, కారు అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. ప్రసాద్ తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం

## -నేడు హనుమాన్ జన్మోత్సవం
## -అందరికీ హనుమాన్ జన్మోత్సవ శుభాకాంక్షలు
### ( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

హనుమంతుని జయంతిని చైత్ర శుద్ధ పౌర్ణమి నాడు జరుపుకుంటారు. ఈ రోజున హనుమాన్ భక్తులు రోజంతా ఉపవాసముండి, హనుమన్ చాలిసా పఠనం, రామనామ జపం చేస్తారు. హనుమంతుని జన్మవృత్తాంతం శివమహాపురాణం, రామాయణం, పరాశిర సంహిత మొదలైన గ్రంథాలలో అనేకానేక గాధలతో వివరించబడి వుంది .హిందూ పురాణ కథల ప్రకారం పుంజికస్థల అనే అప్సరస అంజన అనే వానర కాంతగా జన్మించెను. కేసరి అనే వానరవీరుడు ఆమెను పెళ్ళాడెను. వారు సంతానము కొరకు భక్తితో శివుని ఆరాధించిరి. అప్పుడు వాయుదేవుడు శివుని తేజమును పండు రూపములో అంజనకొసగెను. అంజనకు జన్మించిన సుతుడే ఆంజనేయుడు. కేసరి నందనుడనీ, వాయుదేవుని అనుగ్రహముతో జన్మించినందున వాయుసుతుడనీ కూడా అంటారు.ఈ పండుగ ద్వైత సంప్రదాయము ననుసరించి మాధ్యులకు ప్రధానమైనది. వారు హనుమంతుని 'ముఖ్య ప్రాణ దేవరు' అని పిలుస్తారు. హనుమంతుని ఉపాసకులు కూడా ఈ పండుగ జరుపుకుంటారు. శ్రీరామనవమితో పాటు కొందరు ఈ జయంతి జరుపుటను కూడా ఉంది.పరాశర సంహిత అనే గ్రంథం ప్రకారం ఆంజనేయుడు వైశాఖ బహుళ దశమి, శనివారం జన్మించారని తెలిపారు. అదే రోజున కొంతమంది హనుమజ్జయంతి జరుపుకుంటారు అయితే కొన్ని ఐతిహ్యాల ప్రకారం చైత్ర పౌర్ణమి నాడు నికుంభుడు తదితర రాక్షసులను సంహరించి హనుమంతుడు విజయం సాధించినట్లు కనిపిస్తుంది. ఈ కారణంగా ఆ రోజు హనుమద్ విజయోత్సవం చేసుకునే సంప్రదాయం కొన్ని చోట్ల ఉంది. దీన్ని ఉత్తరాదిలో హనుమజ్జయంతిగా చేసుకుంటారుజన్మ వృత్తాంతము:ఒకసారి దేవలోకమందు దేవేంద్రుడు కొలువుతీరి యున్న సమయాన పుంజికస్థల అను అప్సరసకాంత బృహస్పతి వద్దకు చేరి హాస్య ప్రసంగము చేయసాగిందట, ఆమె యొక్క హావభావ వికారాలకు బృహస్పతి మిక్కిలి ఆగ్రహించి నీవు భూలోకమందు "వానరస్త్రీ" గా జన్మింతువుగాక! అని శాపము పెట్టినాడు. అంత ఆ పుంజికస్థల తన తప్పిదాన్ని మన్నించి శాపవిమొచనమీయమని పరిపరి విధముల ప్రార్ధించింది. దానికి బృహస్పతి సంతసించి నీవు భూలోకమందు "హనుమంతునికి" జన్మ ఇచ్చిన తరువాత తిరిగి దేవలోకమునకు రాగలవని అనుగ్రహించెను. ఇది కంబరామాయణ గాధలో గల వృత్తాంతము. ఆ శాపకారణంగా "పుంజికస్థల" భూలోకమందు వానరకన్యగా జన్మించి "కేసరి" అను అందమైన వానరాన్ని ప్రేమించి వివాహమాడింది. అంత ఆమె గర్భముదాల్చి శివాంశ సంభూతుడైన "శ్రీ ఆంజనేయస్వామి" కి జన్మ ఇచ్చింది.మనోజవం మారుతతుల్య వేగం జితేంద్రియంబుద్ధిమతాంవరిష్టం। వాతాత్మజం వానరయూథ ముఖ్యంశ్రీరామ దూతం శరణం ప్రపద్యే॥ భావము:- మనస్సుని జయించినవాడు, గాలి వేగంతో పయనించేవాడు, పంచేంద్రియాలను తన అధీనంలో ఉంచుకున్నవాడు,గొప్ప తెలివిగలిగినవాడు, వానరులలో ముఖ్యుడు, శ్రీ రామచంద్రునకు దూత అయిన హనుమంతునికి ప్రణామం చేస్తున్నాను.ఆంజనేయస్వామికి 41 రోజులు నియమంగా ఆరాధన చేయాలి. గుడి దగ్గర ఉన్న రావి చెట్టుకు "11" ప్రదక్షిణలు నిదానంగా తిరుగుతూ 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అంటూ స్మరించుకోవాలి. స్త్రీలు మధ్యలో విరామం ఇచ్చి తిరిగి ప్రారంభించి 41 రోజులు పూర్తి చేయవచ్చు. ప్రమిద భూమిపై పెట్టకుండా రావి ఆకు వేసి దానిపై పిండితో తయారు చేసిన దీపాన్నిపెట్టి కుంకుమ, పూలతో అలంకరించి వెలిగించాలి. ఇందులో సూచించినట్లుగా పిండితో చేసిన ప్రమిదలో కొంచం బెల్లం వేసి దానిపై వత్తి వేసి నునే పోసి పూజ చేయాల్సి ఉంటుంది.



# కొండగట్టులో అపశృతి
## చలువ పందిరి కూలి భక్తులకు గాయాలు



జగిత్యాల కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయంలో అపశృతి చోటు చేసుకుంది. ఆలయం వద్ద వేసిన చలువ పందిరి కూలి 15 మంది భక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గురువారం నాడు హనుమాన్ విజయోత్సవ దినం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. నాసిరకంగా ఏర్పాట్లు చేయడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటి వద్దకే చంద్రన్న పెన్షన్ పేదలకు వరం
## పరపతి సంఘము బ్యాంకు అధ్యక్షులు వెంకటపతి రాజు



కౌతాళం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న పెన్షన్ పథకం పేదలకు నిజమైన వరంగా మారిందని సహకార సంఘం అధ్యక్షులు వెంకటపతి రాజు అన్నారు. కౌతాళంలో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం వారి జీవనోపాధికి ఎంతో దోహదపడుతోందని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు రాజనందు, మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్, గిరి ముకన్న, అధికారులు పాల్గొన్నారు.

# అమరజ్యోతి భవనంలో వైర్లను ఎలుకలు కొరుకుతున్నాయి

హైదరాబాద్ తెలంగాణ సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, అమరజ్యోతి భవనాలకు మూడేళ్లుగా మెయింటైనన్స్ నిధులు కేటాయించడంలేదని మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. బుధవారం అయన మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టించాడు కాబట్టి నిధులు ఇవ్వకుండా అది చెడిపోతే ఆయనను బద్నాం చేయాలనే కుట్ర చేస్తున్నారు. అమరజ్యోతి భవనంలో వైర్లను ఎలుకలు కొరుకుతున్నాయి. అంబేద్కర్ విగ్రహం వద్ద గేటుకు తాళం వేసి ఉంచారు. నాకు తెలిసి సొంత ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలని చూసే ఏకైక ప్రభుజ్వం ప్రపంచంలో ఇదొకటే నని అయన అన్నారు.

# శరవేగంగా డ్రైనేజీ పనులు



**డ్రైనేజ్ సమస్య తీర్చిన ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప మరియు కౌతాళం మాజీ టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్**

కౌతాళం మండల కేంద్రమైన కౌతాళంలో అత్తర్ వీధి మరియు ఉప్పారు వీధి నందు గత కొద్ది సంవత్సరాలుగా డ్రైనేజ్ సమస్యతో బాధపడుతున్నారు. గ్రామస్తులు సమస్యను ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ చైర్మన్ చెన్న బసప్ప దృష్టికి తీసుకొని రావడంతో వెంటనే స్పందించి 15 లక్షల రూపాయలతో కెనరా బ్యాంక్ నుండి వంక వరకు డ్రైనేజ్ వేపించి శాశ్వతంగా సమస్యను తీర్చారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌతాళం మాజీ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ గ మంజునాథ సిద్దు భీమయ్య పుగి నాగప్ప డింగి రఘురాం పింజారి బాబు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి44పై రాజాపూర్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం

## రోడ్డు డైవర్షన్లపై భద్రతా సూచనలు

## – జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్నగర్ రాజాపూర్ మండలం రాజాపూర్ టౌన్ సెంటర్ సమీపంలో జాతీయ రహదారి?44పై కొత్తగా నిర్మించబడనున్న ఫ్లైఓవర్ పనులకు సంబంధించి రోడ్డు డైవర్షన్ల ఏర్పాటుపై జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి ఐపీఎస్ గారు కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు.

ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా రహదారిపై వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో డైవర్షన్లను ఏర్పాటు చేయాలని ఎస్పీ గారు సూచించారు. డైవర్షన్ ప్రాంతాల్లో ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు, సిగ్నల్ లైట్లు, బ్యారికేడ్లు మరియు ఇతర సూచికలను స్పష్టంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రయాణికులు, వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా డైవర్షన్ మార్గాలను సురక్షితంగా, సౌకర్యవంతంగా రూపొందించాలని, అలాగే ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సంస్థకు ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్ఐ రాజశేఖర్ మరియు కాంట్రాక్టర్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించాలన యూటిఎఫ్ నిరాహారదీక్షలు

ఒంగోలు యూటీఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఒంగోలు లోని జిల్లా యూటీఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద రిలే నిరాహారదీక్ష లు చేపట్టారు.ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని సి.పి.యఫ్ ని రద్దు పరచి పెన్షన్ ను అమలు చేయాలని దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా జిల్లా యూటీఫ్ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సం. రాల అవుతున్న ఉద్యోగస్తులు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని సి.పి.యస్ రద్దు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు రద్దు చేయలేదని 30లక్షలు టీచర్స్ కు రావలసిన బకాయిలు చెల్లించలేదని తెలిపారు.వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగుల బకాయిలను చెల్లించాలని కోరారు.లేదంటే ఉద్యమం రాష్ట్ర స్థాయిలో మరింత ఉదృతం చేస్తామని చెప్పారు...

# ఒంటిమిట్ట రాములోరి కళ్యాణానికి అంతా సిద్ధం

కడప జిల్లా... ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీతారాముల కల్యాణాన్ని పండు వెన్నెల్లో నిర్వహించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. రామయ్య క్షేత్రం నుంచి జానకి రాముల పరిణయం జరిగే స్థలి వరకు దేదీప్యమానంగా వెలిగే విద్యుత్ దీపాలను అమర్చారు. రాములోరి కళ్యాణం జరిగే ప్రాంగణాన్ని రమణీయంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వ పెద్దలు, ప్రముఖులు, సామాన్య భక్తులకోసం 122 గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క గ్యాలరీలో సుమారు 500 మంది కూర్చునేలా... సుమారు 60 వేల మంది వీక్షించేలా ఏర్పాటు చేశారు.. సాయంత్రం 6:30 నుంచి 8:30 వరకు సీతారాముల కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులతో పాటు మంత్రులు, ప్రభుత్వ పెద్దలు, ప్రముఖులు, సామాన్య భక్తులు తరలి రానున్న నేపథ్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానం నిఘాతోపాటు.. సీసీ కెమెరాలు... డ్రోన్లతో చిత్రీకరణ నిర్వహించనున్నారు.. కళ్యాణానికి వచ్చే వాహనదారుల కోసం 18 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. కడప నుంచి తిరుపతికి వెళ్లే వాహనాలను రాయచోటి మీదుగా వెళ్లే విధంగా దారి మళ్ళించడం జరిగింది.

# ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



రాయచోటి, ఏప్రిల్ 01: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు .బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండ మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వండాడి గ్రామం హరిజనవాడలో ఇంటింటికి వెళ్లి సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల ఒకటవ తేదీన అవ్వ తాతలకు వికలాంగులకు అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని స్వయంగా లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది మండల టిడిపి నాయకులతో కలిసి పెన్షన్ అందించారు..ఈ సందర్భంగా మంత్రి కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని తెలిపారు..మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో మంత్రి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్యాలువ పుష్పగుచ్చములతో మంత్రి సత్కరించినారు..చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామం, కొండమూలలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన ఒ క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ...ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు మంత్రి బాణసంచాలు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఆనందదాయకమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని,ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డఅన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం పెద్దకోడివాండ్లపల్లి కు శాశ్వత రహదారి సౌకర్యం కల్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.దాదాపు రూ.50 లక్షలు నిధులతో సిమెంట్ రోడ్డు, బిటి రోడ్డు ఏర్పాటుమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి వారి సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన పెద్దకోడివాండ్లపల్లి గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.

# వైకాపా బలోపేతానికి అందరూ కృషి చేయాలి

ఒంగోలు ప్రకాశం జిల్లాలో భారీ ఎత్తున జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నాం. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చెయ్యాలని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల మంది కొత్తగా పార్టీ సభ్యత్వం తీసుకున్నారని అయన తెలిపారు. కరోనా టైమ్ లో కూడా రైతుల తో పాటు ప్రతి వర్గాన్ని జగన్ మోహన్ రెడ్డి ఆదుకున్నారు. మేము చేసింది చెప్పుకోలేకపోయాం. ప్రస్తుత అధికార పార్టీ మేము ప్రజలకు చేసిన కార్యక్రమాలను గుర్తు చేస్తుంది. జగన్ వెంట మేము ఉన్నాం అంటూ ప్రజల నిలబడుతుంటే మాకే ఆశ్చర్యం వేస్తుందని కారుమంచి అన్నారు. మరలా జగన్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకొంటున్నారు. అధికార పార్టీ ఆగడాలను అడ్డుకుంటూ కార్యకర్తలకు అండగా జిల్లా నాయకులు నిలబడుతున్నారు. అమరావతి కి జగన్ ఎప్పుడూ వ్యతిరేకం కాదు.గత ఐదు సంవత్సరాలలో అమరావతిలో శాస్వత భవనాల నిర్మాణం జరగలేదు ఇప్పుడు మీరు కట్టి చూపించండి. పి4 ద్వారా ఎంతమందికి న్యాయం జరిగిందో కూటమి ప్రభుత్వం చెప్పాలి. అసెంబ్లీ లో బయట. జగన్ నామస్మరణతో గడిపేస్తున్నారు. ప్రజలను పరిపాలనను గాలికొదిలేసి రెడ్ బుక్ పాలన తో రాష్ట్రం ని అల్లకల్లోమ్ చేస్తున్నది కూటమి. దళితులను రెచ్చకొట్టే ప్రయత్నం చేసాడు కాబట్టే రఘురామరాజు పై దళితులు దాడికి పాల్పడ్డారు. కులాల మద్య చిచ్చు పెట్టే ప్రయత్నం కూటమి నేతలు మానుకోవాలని అయన అన్నారు. క్రిష్టియానిటి పై సుప్రీం కోర్టు నిర్ణయమే ఫైనల్ నిర్ణయమని అయన అన్నారు.

## ఎస్పీ కార్యాలయం వద్ద హైడ్రామా పై
## ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు పై కేసు నమోదు చేయాలి

పల్నాడు ఎమ్మెల్యే అరవింద బాబు చేసిన వ్యవహారం రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. తన సిఫార్సులను పట్టించుకోవడం లేదన్న కారణంతో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు సుమారు 10 గంటల పాటు ఎస్పీ కార్యాలయంలో బైఠాయించడం, అధికారుల విధులకు ఆటంకం కలిగించడంపై వైసీపీ ఎద్దేవా చేసింది. రాజ్యాంగ వ్యవస్థలను అవమానిస్తున్నారని ల్లా వైఎస్ఆర్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గోపి రెడ్డి మాట్లాడుతూ ఈ ఘటనపై ఘాటుగా స్పందించారు. ఎమ్మెల్యే అరవింద్ బాబు ప్రవర్తన రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఆయనపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక మూలాల కోసమే ఈ గొడవ: జిల్లాలో గంజాయి, పేకాట వంటి అక్రమ దందాలను ఎస్పీ కఠినంగా అడ్డుకుంటున్నారు ఎమ్మెల్యేకు అందే 'వాటాలు' ఆగిపోవడంతోనే కావాలనే ఈ రకమైన బ్లాక్మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బాత్రూమ్లో దాక్కోవడం చిన్న పిల్లలు లాగా వ్యవహరించారు. చర్చల కోసం వచ్చిన ఐజీ స్థాయి అధికారులకు కూడా సహకరించకుండా, బాత్రూమ్ డోర్లు వేసుకుని ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఒక అధికారిని కలవడానికి తలుపులు పగలగొట్టాల్సిన దుస్థితి రావడం దారుణమన్నారు. అర్హత లేని వ్యక్తులకు అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని ఆర్డీఓ పై ఒత్తిడి తేవడం, ఇప్పుడు ఎస్పీ ఆఫీసులో లీగల్ అడ్వైజర్ పోస్టు కోసం హల్చల్ చేయడం ఎమ్మెల్యే నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు.

# సలేశ్వరం యాత్రకు పోటెత్తిన భక్తులు..

### కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
### సలేశ్వరం లింగమయ్య యాత్రకు పోటెత్తిన భక్తులు!
### మన్ననూర్ నుండి ఫర్హాబాద్ వరకు 4 కి.మీ మేర ట్రాఫిక్ జామ్.
### మూడు రోజుల సాహస యాత్ర నేడు ప్రారంభం

.దట్టమైన నల్లమల అడవిలో కొలువై ఉన్న సలేశ్వరం లింగమయ్య సాహస యాత్ర ఈరోజు తెల్లవారుజామున అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఏడాదికి కేవలం మూడు రోజులు మాత్రమే అనుమతి ఉండే ఈ యాత్రకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుండే భక్తులు కాలి బాట పట్టడంతో అటవీ ప్రాంతం శివనామస్మరణతో మారుమోగిపోతుంది. ప్రకృతి ఒడిలో, జలపాతాల మధ్య వెలసిన మల్లికార్జునుడిని దర్శించుకోవడానికి భక్తులు ఎంతో ఉత్సాహంగా అడవి మార్గంలో ప్రయాణిస్తున్నారు.

నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ భక్తుల రద్దీ ఊహించని రీతిలో పెరగడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మన్ననూర్ నుండి ఫర్హాబాద్ చౌరస్తా వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. ఇది పూర్తిగా ఘాట్ రోడ్డు కావడం, ఇరుకైన మలుపులు ఉండటంతో ట్రాఫిక్ క్లియర్ చేయడం అధికారులకు సవాలుగా మారింది. వందలాది వాహనాలు అడవి మార్గంలో నిలిచిపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటవీ శాఖ, పోలీసు సిబ్బంది సమన్వయంతో ట్రాఫిక్ను క్రమబద్ధీకరించడానికి శ్రమిస్తున్నారు.

### సాహస యాత్ర.. అప్రమత్తంగా ఉండాలని సూచన

ప్రకృతి సిద్ధమైన లోయలు, కొండచరియల మధ్య సాగే ఈ యాత్ర అత్యంత సాహసోపేతమైనది కావడంతో అధికారులు భక్తులకు పలు సూచనలు చేస్తున్నారు. అడవిలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడంతో పాటు, వన్యప్రాణులకు హాని కలగకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలని కోరుతున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోయల వద్ద అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. భారీ రద్దీ నేపథ్యంలో భక్తులు సహనంతో వ్యవహరించి పోలీసులకు సహకరించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేస్తోంది.

## తులం బంగారం ఎప్పుడు ఇస్తారు సార్...
## చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రశ్నించిన లబ్ధిదారులు




సికింద్రాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 82 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పంపిణీ చేసారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. రెండేళ్ళు దాటినా నేటి వరకు ఒక్కరికి కూడా తులం బంగారం ఇవ్వలేదు. తులం బంగారం కోసం లబ్ధిదారులు ఆశతో ఎదురు చూస్తున్నారని అన్నారు.

# పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ మంచూరి

బద్వేలు నియోజకవర్గం, పోరుమామిళ్ళ మండలం, పోరుమామిళ్ళ పంచాయతీ 5వ వార్డు ఉద్దికట్టలో నిర్వహించిన ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి జరుగుతోందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దకే సేవలు అందించడం కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుళాపురం రాజశేఖర్, యువనాయకులు చెరుకూరి రవికుమార్, పోరుమామిళ్ళ మండల టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెంద్రాయుడు, మాజీ రంగసముద్రం సర్పంచ్ నడిపి వెంకట సుబ్బయ్యా,చిన్న వెంకటసుబ్బయ్య, చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి, కల్లూరు దుగ్గిరెడ్డి, ,రహమతుల్లా మొగల్, అరవ శ్రీనివాసరెడ్డి, బిజి వేముల చంద్ర, మాచుపల్లి కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాళ్లపల్లి గిరి, గాజులపల్లి రవి,కోడూరు లక్ష్మీనారాయణ, రామయ్య, నరసయ్య, వెంకటసుబ్బయ్య, ప్రసాదు, గులాం గౌస్, పీరా, కమల్ భాష, చాంద్ బాషా, మొగల్ జిలాని, మొగల్ పెద్ద రసూల్,బజా షరీఫ్, సుబ్బారాయుడు యాదవ్,తుపాకుల ప్రసాద్,గురుప్రసాద్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,మహేష్,ఉప్పత్తి సుబ్బారెడ్డి,అన్నుదురు వెంకతసుబ్బారెడ్డి,కోటపాటి పెంచాలయ్యా,దేవినేని వెంకతసుబ్బారెడ్డి, క్రిష్ణ ,షేక్ రఫీ, నాయబ్,రఫీ, అన్నపురెడ్డి వెంకటసుబ్బయ్య, ఆఫీజ్, గాజుల వెంకటసుబ్బయ్య, బాలచంద్ర, పుల్లయ్య, నగిరి రమణయ్య, రాజేష్ , సాయికుమార్ , సుధాకర్, వలి,ధర్మవరపు సుబ్బయ్య, గోవిందాయపల్లి బాలు, చెన్నకేశవ నాయుడు, అనిల్,గోపాల్,సందీప్ పగిడి,కోనేటి కేశవ, ప్రభు, మొగల్ జిలాని,బొజ్జ చిన్నబాబు,చిన్నప్ప, కలవకూరి సురేంద్ర,పెద్దఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాయకరావుపేటలో మంత్రి అనిత పర్యటన

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటించార. నక్కపల్లిలో మంత్రికి మహిళలు ఘన స్వాగతం పలికారు. నక్కపల్లిలో ఇంటింటికి వెళ్లి మంత్రి పింఛనలు పంపిణీ చేసారు. నేతన్న జీవితాల్లో సరి కొత్త వెలుగులంటూ నక్కపల్లిలో కరపత్రాలతో ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేసారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు కరెంట్ ఉచితం అంటూ చేనేత కార్మికులు తెలిపారు. నక్కపల్లిలో చేనేత కార్మికులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడుగు తెలుసుకున్నారు. చేనేత కార్మికురాలతో కలిసి, మగ్గాన్ని నేసారు. చేనేత కార్మికురాలు వద్ద చీరను కొనుగోలు చేసారు. కరెంట్ బిల్లు భారాన్ని తగ్గించి, చేనేత కార్మికులకు ఆదాయం పెరిగేలా చేయడమే లక్ష్యమని మంత్రి అన్నారు. అప్పల పాయకరావుపేట గ్రామంలో కూడా పింఛన్లు పంపిణీ చేసారు. తరువాత బోదుగలం సమీపంలో గల ఆర్ అండ్ ఆర్ కాలనీలో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరిస్తే మూల్యం చెల్లించక తప్పదు.

## -పిఆర్సీ అమలులో జాప్యాన్ని ఒప్పుకోం.
## -రిలే దీక్షలలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జాబీర్ హెచ్చరిక



.బద్వేలు ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరిస్తే కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జాబీర్ హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రణభేరి 3.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం కడప కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్.జాబీర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష హోదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలిచ్చారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను నిర్ణీత గడువులోగా చెల్లిస్తామని, డిఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్నా హామీల అమలులో చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు అయిందని, అయినప్పటికీ పిఆర్సీ కమిషన్ ను ఏర్పాటు చేయడంలో తీవ్ర తాత్సారం చేస్తున్నదని విమర్శించారు. పిఆర్సీ అమలుకు నోచుకోకపోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అధికారం చేపట్టిన ఆరు మాసాలలోగా చెల్లిస్తామన్న ఆర్థిక బకాయిలు, రెండేళ్లయినా పూర్తి చెల్లింపులకు నోచుకోలేదన్నారు. కేవలం 9,500 కోట్ల బకాయిలు మాత్రమే చెల్లించి, ఉద్యోగుల బకాయిలన్నింటిని చెల్లించినట్లు సాక్షాత్తు అసెంబ్లీలోనే ప్రకటన చేయడం ఉద్యోగులను వంచించడమేనన్నారు. ఇంకా 30 వేల కోట్ల పైబడిన బకాయిలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఉద్యమాలు చేపడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు, అవసరమైతే సెక్రటేరియట్ ముట్టడి చేపడతామని ఆయన హెచ్చరించారు.ఏపీ జెఎసి జిల్లా చైర్మన్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. గత వైసిపి ప్రభుత్వం రివర్స్ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కొద్ది మేరకు ఆర్థిక బకాయిల్ని చెల్లించినప్పటికీ పూర్తిస్థాయిలో చెల్లింపులు చేపట్టకపోవడం తగదన్నారు. ఆర్థిక బకాయిలపై రోడ్ మ్యాప్ ప్రకటించి నిర్ణీత గడువులోగా బకాయిలను చెల్లించాలని కోరారు. కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేయడం తగదన్నారు. సమస్యల పరిష్కారం కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోతే పోరాటమే శరణ్యం అన్నారు.యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ పాలకవర్గాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక రకంగా, అధికారపక్షంలోకి రాగానే మరోరకంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉద్యోగ ,ఉపాధ్యాయుల సమస్యలపై మొసలి కన్నీరు కార్చిన కూటమి పెద్దలు గద్దెనెక్కగానే ఉద్యోగుల సమస్యలను విస్మరించడం ఏంటని ప్రశ్నించారు. సకాలంలో డిఏలు చెల్లించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో ప్రశ్నించిన కూటమి పెద్దలు నేడు మూడు డిఏ లను పెండింగ్లో ఉంచడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామన్న కూటమి నేతలు ఆ వైపుగా ఒక్క అడుగు కూడా వేయకపోవడం దుర్మార్గమన్నారు. కరోనా మహమ్మారితో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల పట్ల ఉన్న వైఖరిని తేటతెల్లం చేస్తున్నదన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులు లేవన్నారు. ప్రభుత్వం జారీచేసిన హెల్త్ కార్డులు చెల్లని రూకలా ఉన్నాయన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉద్యోగుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ప్రపంచంలోనే మొట్ట మొదటి స్పోర్ట్స్ హ్యాకథన్ క్రీడాల్లో విజయం సాధించిన కామారెడ్డి జిల్లా క్రీడా కారులను అభినందించిన జిల్లా కలెక్టర్.....



**కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** క్రీడలు,సాంకేతికత, ఆవిష్కరణలను ఒకే వేదిక పైకి తీసుకువచ్చిన స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమంలో జిల్లా క్రీడాకారులు పాల్గొని విశేష పతకాలు సాధించి జిల్లాకే గర్వకారణంగా నిలిచిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అభినందించారు.గచ్చిబౌలి స్టేడియంలో 24 గంటల పాటు నిరంతర కార్యక్రమంగా నిర్వహించిన ఈ వినూత్న స్పోర్ట్స్ హ్యాకథాన్ లో రాష్ట్రం నలుమూలల నుండి విద్యార్థులు, క్రీడాకారులు,స్టార్టప్ లు, యువ ఆవిష్కర్తలు పాల్గొని మొత్తం 2,132 ఆవిష్కరణలను రూపొందించారని తెలిపారు. యువతలో సృజనాత్మకతను వెలికి తీసే ఇలాంటి వేదికలు ఎంతో అవసరమని అన్నారు. క్రీడల్లో పనితీరు,మెరుగుదల,శిక్షణ విధానాలు,ఫ్యాన్ ఎంగేజ్ మెంట్, స్పోర్ట్స్ టెక్నాలజీ వంటి విభాగాల్లో కొత్త దారులకు ఈ ఆవిష్కరణలు బాట వేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గెలుపొందిన షటిల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు అవని రెడ్డి మరియు ఆరాధ్య రెడ్డి గోల్డ్ మెడల్ అండర్ 17 గర్ల్స్ డబుల్స్,2ని రన్ మరియు కరాటె లో ధనుష్ కుమార్ అండర్ 14 లో గోల్డ్ మెడల్, శ్రీ వెంకట్ సిల్వర్ మెడల్ అండర్ 9 ఎనీఎబ సింగిల్స్,జై ప్రీత్ మరియు జిశాన్ కాంస్య పతకం అండర్ 13 ఎనీఎబ డబుల్స్,విష్ణు మరియు నియాన్ కాంస్య పతకం అండర్ 15 ఎనీఎబ డబుల్స్,చేతన కాంస్య పతకం అండర్ 15 గర్ల్స్ సింగిల్స్,అక్షర మరియు చేతన కాంస్య పతకం అండర్ 15 గర్ల్స్ డబుల్స్ లో విజయం సాధించిన వారిని కలెక్టర్ అభినందించారు.అంతే కాకుండా జిల్లాలో క్రీడాకారులను వెలికి తీసి వారిని స్పోర్ట్స్ హ్యాకథాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన (ఎమ్) తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ ఉత్తర తెలంగాణ జోన్ సెక్రెటరీ చెల్లాపురం శ్రీకాంత్ నీ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్, కోచ్ సందీప్ గౌడ్,క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఆంధ్రులకు దక్కిన గౌరవం

అమరావతి ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక. ఈరోజు లోక్సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తు పై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడింది. రైతుల త్యాగానికి, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇది. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయి. అమరావతి ఇక అజేయం..అజరామరం. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతాం. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీ గారికి, హోం మంత్రి అమిత్ షా గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. లోక్ సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను..

# గద్దర్ ఫౌండేషన్ సభను విజయవంతం చేయండి

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మెంబర్ కాశపాగ ఇమ్మయ్య, ఏప్రిల్ 6న హైదరాబాదులో జరిగే గద్దర్ ఫౌండేషన్ సభ

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ప్రశ్నించే గొంతులు సాధించిన, విజయాలపై రాష్ట్రస్థాయి సభను, జయప్రదం చేయాలని, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు, సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లోని అమరవీరుల స్తూపం వద్ద, గద్దర్ ఫౌండేషన్ పోస్టర్ ను, తెలంగాణ జేఏసీ జిల్లా కన్వీనర్ వై, అశోక్ కుమార్, రిటైర్డ్ ప్రిన్సిపల్ అనంతయ్య డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, డివిఎంసి సభ్యులు కాశపాగ ఇమ్మయ్య, పంబల్ల దుర్గాప్రసాదులు, పోస్టర్ను విడుదల చేశారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాయుద్ధనౌక గద్దర్ పై, కాల్పులు జరిగిన రోజున, గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రతి సంవత్సరం సభను నిర్వహిస్తారని తెలిపారు, ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మదినంగా, సైతం పాటిస్తారని తెలిపారు, ఏప్రిల్ 6న హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో, సాయంత్రం 5, గంటల నుండి, జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాల సభకు , ప్రతి ఒక్కరు హాజరు కావాలని, కోరారు, ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ఆర్, లక్ష్మీ,నాగరాజు, నందకిషోర్, పోచయ్య, బంగారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు, తదితరులు పాల్గొన్నారు



# బిజినపల్లిలో విజయవంతమైన ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం...
## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.సృజన...




**నాగర్ కర్నూల్ ప్రజాబలం ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రజా ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో మెరుగైన ప్రత్యేక వైద్యులచే పరీక్షలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు బిజినపల్లిలో నిర్వహించిన వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. బిజినపల్లి గ్రామ సర్పంచ్ మిద్దె ఇందిర,రాములు శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలో కూడా ప్రత్యేక వైద్యుల సేవలు అందడం ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం మెరుగు అవుతుందని అన్నారు. ప్రత్యేకంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.రవికుమార్ నాయక్ ప్రత్యేకంగా పరిశీలించారు.జిల్లాలో జరిగే ప్రతి ఆరోగ్య శిబిరాలను ప్రజలు వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. గుర్తించిన రోగులను ప్రత్యేక చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం లో సర్జరీ అందిస్తామన్నారు.ఈ ప్రాంత ప్రజలకు మెరుగ్గా సేవలు అందించాలని సూచించారు.శిబిరంలో గైనకాలజిస్ట్ డాక్టర్ నిఖిత గర్భిణీలకు,ఇతర మహిళలకు 44మందికి ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు.డాక్టర్ ఉదయ్ కుమార్ 46మంది ఆర్థోపెడిక్ సేవలు అందించారు.డాక్టర్ పి.పూర్ణిమ 88మంది సాధారణ రోగులకు ప్రత్యేక పరీక్షలు చేశారు.చిల్డ్రన్ స్పెషలిస్ట్ డాక్టర్ రాజు నాయక్ నవజాత శిశువులను చిన్నారులను ప్రత్యేకంగా పరీక్షించి ఆరోగ్య సూచనలు తల్లిదండ్రులకు చేశారు.శిబిరంలో దంత వైద్య సేవలు డాక్టర్ సత్య లక్ష్మి అందజేశారు.కంటి వైద్య సేవలు డాక్టర్ సుష్మ అందించారు.రోగులకు తెలంగాణ డయాగ్నస్టిక్ ల్యాబ్ ద్వారా సేకరించిన రక్తమును జిల్లా కేంద్రానికి పంపారు.శిబిరంలో పరిక్షించుకున్న రోగులకు ప్రత్యేక వైద్యులు సూచించిన మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి. సృజన,డాక్టర్ నరేశ్, డాక్టర్ రవళి,డాక్టర్ రమ్య,పర్యవేక్షకులు అశోక్ కుమార్, తామర, కే.గంగా, సుజాత,మహిళా ఆరోగ్య కార్యకర్తలు కే.మంగ, శ్వేత,సిబ్బంది రషీద్, ఆంజనేయులు,మజీద్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి పాలిత ప్రాంతాలలో మహిళలకు రక్షణ లేదన్న, శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు.

ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ గారు మరియు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణక్క గారి ఆదేశాల మేరకు ఈరోజు ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ అంబర్పేట్ లోని తన డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ పాలిత ప్రాంతాల లోనే మహిళలకు మరియు బాలికలకు రక్షణ కరువైంది అన్నారు. బిజెపి కి చెందిన 44 మంది ఎంపీలు మరియు ఎమ్మెల్యేలు మహిళల పైన అత్యాచార లైంగిక వేధింపుల కేసులో ఉన్నారని వారు అన్నారు. ఈ విషయంలో బిజెపి ప్రభుత్వంలోని మహిళా మంత్రులు కూడా ఎందుకు మౌనంగా ఉన్నారని వారు అన్నారు. ఈ బీజేపీ మోదీ ప్రభుత్వ పాలనలో జరిగిన కొన్ని దాడులను గురించి ఈ సందర్భంగా మీడియా ముందుకు తీసుకువచ్చారు. అవిష్ఫ్లీ ఎస్టీమ్స్ ఫైల్స్ లో ప్రధాని మోదీ, అంబానీ, కేంద్ర పెట్రోలియం మంత్రి అర్దీప్ సింగ్ పూరి పేర్లు ఉండటం మన దేశ దౌర్భాగ్యం అన్నారు. గోవాలో బిజెపి కౌన్సిలర్ కొడుకు బాలికలను అత్యాచారానికి గురిచేసిన కేసు, మహారాష్ట్రలో 58 మంది మహిళలను అత్యాచారానికి గురిచేసిన అశోక్ కరత్ కేసు. ఉత్తరాఖండ్ అంకిత బండారి హత్య కేసు. ఉన్నావ్ అత్యాచార కేసు . హిమాచల్ ప్రదేశ్ లో ఒక ఎమ్మెల్యే మైనర్ బాలికపై హత్యాచారానికి పాల్పడిన కేసు. హర్యానా మహిళ కోచ్ ను వేధింపులకు గురిచేసిన సందీప్ సింగ్, అలాగే కుల్దీప్ సింగ్. ఇలా ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేల పైన వెంటనే చట్టపరమైన చర్యలను తీసుకోవాలని మా మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. బేటి పడావో బేటి బచావో అన్న మోదీ గారు మీ పాలనలో మహిళలకు మరియు బాలికలకు రక్షణ ఎక్కడ ఉంది అని నిలదీశారు. ఇప్పటికైనా మోడీ గారు చిత్తశుద్ధి ఉన్నట్లయితే ముందు బాధితులకు న్యాయం చేయాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితులకు న్యాయం దొరికే వరకు దేశవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ తరపున మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జులు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుగుణ రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రెటరీ వెంకటసుబ్బమ్మ, కార్వాన్ కాన్స్టిట్యూఎన్సీ ప్రెసిడెంట్ మాధవి, బ్లాక్ ప్రెసిడెంట్ వనజ, ప్రసన్న భారతి, డివిజన్ ప్రెసిడెంట్లు కవిత, అయేషా బేగం, అనురాధ, పద్మ, హేమలత, దుర్గా, వనజ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టకు చేరుకున్న సీఎం చంద్రబాబు.

ఒంటిమిట్ట సీఎం చంద్రబాబు దంపతులు బుధవారం సాయంత్రం ఒంటిమిట్ట కు చేరుకున్నారు. ఒంటిమిట్ట ఆలయంలో సీతారాముల ఎదుర్కోలు ఉత్సవం.. ఆలయం నుంచి కల్యాణ వేదిక వరకు శోభాయాత్ర లో పాల్గొన్నారు. సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 వరకు జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు. శ్రీ కోదండ రామస్వామికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. రాత్రికి ఒంటిమిట్టలోనే సీఎం చంద్రబాబు బస చేసారు.

# సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## (సి. హెచ్. ప్రతాప్)

సాగునీటి ప్రాజెక్టులు ఒక ప్రాంతపు ఆర్థికాభివృద్ధికి మరియు ఆహార భద్రతకు వెన్నెముక వంటివి. వ్యవసాయాధారిత దేశమైన మన దేశంలో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో సాగునీటి సౌకర్యాల కల్పన అత్యంత కీలకం. వర్షాభావ పరిస్థితులను తట్టుకుని, రైతులకు భరోసా కల్పించాలంటే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి మరియు నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం అనివార్యం.ఆంధ్రప్రదేశ్‌లో జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ప్రస్తుతం కీలక దశలో ఉంది. ఈ ప్రాజెక్టు మొదటి దశను 2027 మార్చి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గోదావరి నదిపై నిర్మిస్తున్న ఈ బహుళార్థసాధక ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి పథకాలకు నీటిని తరలించే అవకాశం కలుగుతుంది. మరోవైపు ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు వరప్రదాయని అయిన వెలిగొండ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యాయి. దీని రెండవ టన్నెల్ పనులను 2026 జూన్ నాటికి పూర్తి చేసి, అదే ఏడాది చివరిలోగా సాగునీరు అందించేలా ప్రణాళికలు రూపొందించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం మరియు హంద్రీ-నీవా వంటి ప్రాజెక్టుల ద్వారా కరువు ప్రాంతాలకు నీటిని చేరవేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.తెలంగాణలో సాగునీటి రంగం భారీ పెట్టుబడులతో ముడిపడి ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమైన కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు ప్రస్తుతం ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు చేపట్టి, వాటిని తిరిగి వాడుకలోకి తెచ్చేందుకు అంతర్జాతీయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నారు. దక్షిణ తెలంగాణలో కరువును పారద్రోలేందుకు చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రాబోయే 20 నుండి 30 నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనితో పాటు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా మరియు కోయిల్‌సాగర్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను 2027 మార్చి నాటికి పూర్తి చేయాలనే సంకల్పంతో పనులు జరుగుతున్నాయి.సాగునీటి ప్రాజెక్టుల వల్ల కేవలం పంటలకే కాకుండా, భూగర్భ జలమట్టం పెరగడానికి మరియు పరిశ్రమలకు నీటి సరఫరాకు కూడా మార్గం సుగమమవుతుంది. అయితే, ఈ ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణ, పునరావాసం మరియు నిధుల కొరత వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం ఈ అడ్డంకులను అధిగమించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయాలి. నీటి వృథాను అరికట్టేలా సూక్ష్మ సాగు పద్ధతులను ప్రోత్సహించడం కూడా ప్రాజెక్టుల ప్రాధాన్యతలో భాగమే. తెలుగు రాష్ట్రాల భవిష్యత్తు మరియు రైతాంగ సంక్షేమం ఈ సాగునీటి ప్రాజెక్టుల విజయవంతమైన నిర్వహణపైనే ఆధారపడి ఉన్నాయి. అందుకే ఈ రంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి, ప్రాజెక్టుల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం ద్వారానే మనం సుభిక్షమైన సమాజాన్ని నిర్మించగలం.

# మణికొండ శ్మశానవాటికను మెరుగు పరచండి




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 ఏప్రియల్ 2026**భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ స్థానిక నాయకులు ప్రజలతో - ప్రజల కొరకు కార్యక్రమములో భాగముగా బుధవారం రోజున మర్రిచెట్టు దగ్గరలో వున్న శ్మశాన వాటిక పరిసర ప్రాంతాలలో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం పర్యటించడం జరిగినది. ఆ సందర్భంగా మణికొండ జాగీర్ గతములో ఉన్న మూడు వేల జనాభాకు అనుకూలముగా శ్మశానవాటికను ఉపయోగించే వారని స్థానికులు చెబుతున్నారు. అప్పుడు సమకూర్చిన ఒకే ఒక వైకుంఠ యాత్ర వాహనం ఇప్పటికీ చలామణి అవుతున్నదని, అట్లాగే అప్పుడు ఉన్న రెండే రెండు శ్మశాన దహనకాండ చితిలు ఇప్పటికీ చలామణి అవుతున్నవని, మణికొండ మునిసిపల్ కౌన్సిల్ పరిధిలో జనాభా మూడు లక్షలకు చేరినను దహనకాండ చితిలు, వైకుంఠ యాత్ర వాహనములు పెరుగుదలకు నోచుకోలేదని అందుకు స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురై దహన సంస్కారాల నిమిత్తం దూరప్రాంతాలకు వెళ్లడం జరుగుతున్నదని స్థానికులు మొర పెట్టుకొన్నారు. ప్రస్తుత తరుణంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా పరివర్తన చెందిన దరిమిలా ప్రజలు దహన ఖండ నిమిత్తం చుట్టు పక్కల నుండి ఇక్కడకు వచ్చే వారి సంఖ్య పెరుగు తుందని అట్టి విషయము పరిగణలోకి తీసుకోనీ అందుకు అనుగుణముగా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజా సౌకర్యార్థం చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాద్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, విజయలక్ష్మి, మొహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్ తది తరులు డిమాండ్ చేస్తున్నారు.

# కామర్స్ విభాగం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 01** ఏటూరు నాగారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఈ రోజున కామర్స్ విభాగం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన లో భాగంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించడం జరిగింది. కామర్స్ విభాగ డాక్టర్, బి.రేణుక మరియు రాజశేఖర్ విద్యార్థులతో కలిసి పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న వివిధ రకాల బ్యాంకింగ్ సేవలను విద్యార్థులకు వివరించడం జరిగింది .సేవింగ్స్, ఖీఆ,ఖఖఈ, సుకన్య సమృద్ధి యోజన వంటి వివిధ రకాల కేంద్ర పథకాలను ప్రజలకు అందే విధానాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు గోపికృష్ణ, సాయి తేజ ,నరేష్, హుస్సేన్, శంకర్ మరియు కామర్స్ విద్యార్థులు శివ, ప్రవీణ్, తభసుమ్, ఫర్ దిన్, భాను ప్రకాష్, మాహియా, అంజుమ్, షహీద్ తదితరులు పాల్గొన్నారు.

# మర్పల్లి టీం తో కలిసి వధూవరులను ఆశీర్వదించిన

## పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 31 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండల టీం తో కల్ కూడామాజీ ఎంపిటిసి శ్రీవిద్య వెంకటేష్ కుటుంబం లో పెళ్లి కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్పల్లి టీం మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ మూడుముళ్ల బంధం ఏడు అడుగుల అనుబంధం నిండు నూరేళ్లు హ్యాపీ జర్నీ చేయాలని దేవుడు నూతన వధూవరులను ఆశీర్వదించాలని పట్లూరు మాజీ సర్పంచ్ దేవరదశి ఇంద్ర అశోక్ తెలిపారు

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమత వేదిక, జహీరాబాద్ నూతన కమిటీ ఎన్నిక

జహీరాబాద్/టౌన్: ఏప్రిల్ 01 ఏప్రిల్ నెల మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం రోజు జహీరాబాద్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమతా వేదిక కమిటీని ఎన్నుకోవడం జరిగింది.రిజర్వేషన్ల పితామహుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రాం అంటే భారత దేశ చరిత్ర లో ఒక సుదీర్ఘ అధ్యాయం.భారతదేశంలో అత్యధిక కాలం కేంద్రమంత్రిగా పనిచేసిన అపజయంలేని రాజకీయ నాయకుడు డా బాబు జగ్జీవన్ రామ్,దేశానికి చేసిన సేవలను,దళిత జాతికి చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ, ఆయన ఆశలను కొనసాగింపుగా ఈ కమిటీ జహీరాబాద్ నియోజకవర్గ ప్రాంతంలో ఆ మహనీయుని ఆశయ సాధనాలకు ఈ కమిటీ కృషి చేస్తుందని ఎన్నిక కాబడిన అధ్యక్షులు జె జయరాజ్ పేర్కొన్నారు.

# యాదవ కురుమ ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం జయప్రదం చేయండి

## కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో మేకల మల్లిబాబు

**యాదవ్‌ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 1 (ప్రజాబలం)** ఈనెల 5వ తారీఖున ఖమ్మం జిల్లా యాదవ కురుమల సర్పంచుల, ఉప సర్పంచుల, మార్కెట్ కమిటీ చైర్మన్ ల, మున్సిపల్ కౌన్సిలర్ల మరియు అధికార కాంగ్రెస్ పార్టీ ఏకైకయాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారికి జరిగే సన్మాన కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు సన్మాన కార్యక్రమం ప్రచారంలో భాగంగా బుధవారం నాడు సన్మాన కరపత్రములను కారేపల్లి మండలంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ బీసీలలో అధిక జనాభా కలిగిన యాదవ కురుమలకు రాజకీయంగా జనాభాకు తగ్గట్లుగా ప్రాధాన్యత





లేకపోవడం చాలా దురదృష్టకరమని, ఇంకా కుల వృత్తిని మాత్రమే గౌరవంగా పూజించడం, విద్యాపరంగా వెనుక పడటం, ఐక్యత లోపించడం లాంటి అంశాల వలన రాజకీయంగా సామాజికంగా, వెనుకబడి పోతున్నామని, యాదవ్ కురుమల సంఘటత లక్ష్యంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున రాజకీయా లతీతంగా, వర్గాల కతీతంగా, పార్టీలకతీతంగా యువకులు మేధావులు, రాజకీయ నాయకులు సన్మాన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ ఐలయ్య, మారబోయిన రాము డేగల ఉపేందర్, ఇమ్మడి తిరుపతి రావు,ఉప సర్పంచ్ నన్నే బోయిన ఉపేందర్, బచ్చల కూరి నరేష్, నిజంగా నరేష్ చెవుల లక్ష్మీనారాయణ, ఇమ్మడి సీత, డేగల సైదులు రాబోతు నరసింహ, గోసి రమేష్, పాలిక వీరస్వామి, ఎనిక రవి, గద్దం వెంకటేశ్వర్లు, బోళ్ల రమేష్ కదారి వెంకట్, మేకల కుమార్, గద్దమీది శ్రీను తోకల సాయి, మేకల హరీష్, జంగా మధు, ఏర్నాగి సతీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బ నివారణకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 1:** రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే సమయాలలో నేరుగా సూర్య కిరణాలు తాకే స్థలాలలో పని చేసే వారు వడదెబ్బ కు గురి కాకుండా ఉండేలా నివారణ చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు..వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు కూడళ్ల దగ్గర, పార్కుల వంటి స్థలాల వద్ద చలి వేంద్రాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసి త్రాగు నీటిని, చలి వేంద్రాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను యూ పి హెచ్ సి , పి హెచ్ సి కేంద్రాలకు ఏ ఎన్ ఎం, ఆశ వర్కర్లతో పంపిణి చేయించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికీ శీతల పానీయాలు కాకుండా మంచి నీళ్లు, ఓ ఆర్ ఎస్ కలిపిన నీళ్లు వెంటనే త్రాగించాలి, నీడ ఉండే ప్రదేశాలలో ఉండేలా చూడాలన్నారు. ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండే ప్రదేశాలలో నీడ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముగాజీవాలకు, పక్షులకు మంచినీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# రాజన్న ఆలయ నూతన డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్



**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ మార్చి -01** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన డీఈఓగా భాస్కర్ బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తర్వాత స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో రమాదేవి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

# అమరావతి రాష్ట్ర ప్రజల శాశ్వత రాజధాని

## మాజీ మంత్రి దేవినేని ఉమా

విజయవాడ రూరల్ , గొల్లపూడి రాష్ట్ర ప్రజల శాశ్వత రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయడం కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని, దాన్ని దేశం గర్వించే నగరంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. గొల్లపూడిలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ దృష్టి అని పేర్కొన్నారు. అమరావతి రాజధానిపై వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, ఎక్కడికక్కడ దాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు.సాగునీటి ప్రాజెక్టుల విషయానికి వస్తే, గతంలో ప్రజలకు నష్టం కలిగించిన వైసీపీకి ఇప్పుడు వాటిపై మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన విమర్శించారు. ఇక సామాజిక సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఉమా స్పష్టం చేశారు. ఎన్నిఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్లు అందజేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. పెన్షన్ పొందుతున్న వృద్ధులు, దివ్యాంగులు ప్రభుత్వంపై విశ్వాసం ఉంచుతున్నారని, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటిఇబ్బందులు లేకుండా చూడాలి ,అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 1** తాడ్వాయి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టి.ఎస్. ఆదేశాల ప్రకారం ఏటూరు నాగారం, తాడ్వాయి మండల కేంద్రంలలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భాల్లో అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఇప్పటి వరకు సహకార (81 ) ఐకెపి (52) గిరిజన కార్పొరేషన్ (0) ఈఖూ (7) మొత్తం (140) కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, అందుకు సంబంధించిన రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వం నుండి (డబ్బులు) పేమెంట్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ వెంటనే వారి ఖాతాలలో డబ్బులు జమ కావడం జరుగుతుందన్నారు, కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చెయ్యాలని అదే విధంగా హార్వెస్టర్ యజమానులకు, తసీల్దార్లకు ఆదర్శ రైతులకు, కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులకు రైతు వేదికలు గా ఉన్న ఏటూరునాగారం, తాడ్వాయి మరియు ములుగు ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాల్లో DCSOఫైజల్ హుస్సేన్,DM కృష్ణవేణి, జిల్లా కేంద్రం నుండి పర్యవేక్షణ ద్వారా సహకార శాఖ DCO, ఐకెపి, ఈఖూ,స్థానిక తహసీల్దారులు, వ్యవసాయ పౌరసరఫరాల శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షణ ద్వారా ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతున్నారు.

## న్యాయవాదులకు న్యాయపరమైన సేవలందిస్తా నూతన అధ్యక్షులు పిట్టల మనోహర్



**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ మార్చి -01** వేములవాడ నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పిట్టల మనోహర్ గెలుపొందారు. ఎన్నికైన కమిటీచే బుధవారం బార్ హాల్లో ఎన్నికల అధికారి తిరుమల్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ న్యాయవాదులకు న్యాయపరమైన సేవలు అందిస్తానని,న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, వృత్తి సంబంధిత ఇబ్బందుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. కోర్టు వసతుల అభివృద్ధి, యువ న్యాయవాదులకు ప్రోత్సాహం, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన వెల్లడించారు. అన్ని వర్గాల న్యాయవాదులను కలుపుకొని ముందుకు సాగుతూ, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి విజయం సాధించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పిట్టల మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్, ప్రధాన కార్యదర్శి పుప్పాల బాను కృష్ణ, జాయింట్ సెక్రెటరీ కనికరపు శ్రీనివాస్, లైబ్రరీ సెక్రెటరీ మొగిలి సుజాత, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి వంగల కర్ణ, కోశాధికారి జెట్టి శేఖర్, మహిళా ప్రతినిధి తమిరి అన్నపూర్ణ, సీనియర్ ఈసీ సభ్యులు నామాల రాజశేఖర్ రెడ్డి, వేముల సుధాకర్ రెడ్డి, మారు ముఖం అనిల్ కుమార్, జూనియర్ ఈసి సభ్యులు ఉల్లెందుల అనిల్, ఒద్యారపు వేణు కుమార్, వడ్లకొండ శ్రీకాంత్, బూర సరిత, సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో పరోక్ష ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్(స్థానికసంస్థలు)పి.చంద్రయ్య

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 :** ప్రభుత్వ నిబంధనలు,మార్గదర్శకాల ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్పర్సన్,వైస్ చైర్పర్సన్ పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు)పి.చంద్రయ్య సూచించారు. ఏప్రిల్ 4, 2026న నిర్వహించనున్న పరోక్ష ఎన్నికల దృష్ట్యా బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం, ఎన్నికల వేదికలను స్థానిక ఏసీపీ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల



నోటీసులను ఎన్నికైన కౌన్సిలర్లకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్లకు కూర్చునే ఏర్పాట్లు, సమావేశ మందిరంలో సక్రమంగా అమరికలు, భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ?నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఎన్నికల సజావుగా జరిగేలా వేదిక, మైక్ వ్యవస్థ, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు..అసిస్టెంట్ ఇంజనీర్కు ప్రత్యేకంగా సూచనలు ఇస్తూ,ఎన్నికల వేదిక పరిసర ప్రాంతాలలో బారికేడింగ్ను సక్రమంగా ఏర్పాటు చేసి అనవసర గుంపులు చేరకుండా చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్కు ప్రత్యేక స్థలాలు కేటాయించి రాకపోకలు సులభంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్,శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసి,ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు.చట్టం-శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఏసీపీ,సీఐలు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని,ఎటువంటి అనూహ్య పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, పరోక్ష ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏసీపీ,సీఐ,తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్,అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పొచమ్మ తల్లి విగ్రహా ఆవిష్కరణ మహోత్సవం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 :** మంచిర్యాల నియోజకవర్గం హాజీపూర్ మండలంలోని కర్ణమామిడి (కొండపల్లి) గ్రామంలో పొచమ్మ తల్లి విగ్రహా ఆవిష్కరణ మహోత్సవంలో పాల్గొని బొనం ఎత్తి ప్రత్యేక పూజలు చేసిన మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు.ఈ కార్యక్రమంలో స్వరంచులు,ఉప సర్పంచ్లు,వార్డు మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగ అభివృద్ధి,మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 :** ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి,మహిళల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల అభివృద్ధి పనులు, తరగతి గదులు,మూత్రశాలలు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అన్ని ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.తరగతి గదిలో విద్యార్థులను పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ తో కలిసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రక్రియ వేగవంతం చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కార్యాలయ హాజరు పట్టిక పరిశీలించి సమయపాలన పాటించని 11 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు, ఆసుపత్రిలోని వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలిపారు.అనంతరం మండలంలోని బట్వాన్పల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 15 రోజుల కార్యచరణలో భాగంగా వైద్య శిబిరం నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.శిబిరానికి వచ్చే ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను ఉచితంగా అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందిస్తుంది

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 :** ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అలీప్ సంస్థ ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళల సంక్షేమంతో పాటు వారి ఆర్థిక అభివృద్ధికి చేయూత అందిస్తుందని తెలిపారు.రాష్ట్రంలో రాంప్ ప్రాజెక్టు క్రింద స్వయం సహాయక సంఘాలు,స్టార్టప్ లను ఎం ఎస్ ఎం ఈ లుగా మార్చి అభివృద్ధి పథంలో నడిపించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.మహిళల సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహిళలకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు వివిధ వ్యాపారాలు చేసేందుకు గాను రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది కుటుంబ పోషణకు కృషి చేయాలని తెలిపారు. ఎంచుకున్న రంగంలో రాణించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలల అభివృద్ధి కొరకు చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు విద్యార్థుల దుస్తుల తయారీకి అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో అందించారని తెలిపారు.ఎం ఎస్ ఎం ఈ కార్యక్రమంలో భాగంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహకంలో భాగంగా రాంప్ పథకంలో ఎం ఎస్ ఎం ఈ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అలీప్ సంయుక్తంగా రాష్ట్రంలోని మహిళల ఆర్థిక స్వావలంబన కృషి చేస్తున్నాయని తెలిపారు. 1 వేయి 500 స్వయం సహాయక సంఘాల మహిళలు, మహిళల నేతృత్వంలో ఉన్న 500 అంకుర సంస్థల అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్, నైపుణ్యాభివృద్ధి శిక్షణ 15 రోజుల పాటు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నా జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్ లోని ఫర్జానా బేగం,రుబీనా నహీద్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఇందిరమ్మ ఇల్లను ప్రారంభించి,లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన మంచిర్యాల ఎమ్మెల్యే సతీమణి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,ఈ సందర్భంగా సురేఖమ్మని శాలువాతో సన్మానించారు.అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ... మాకు ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చినందుకు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సురేఖమ్మ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మల్లంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి.

## రాష్ట్ర పంచాయతీరాజ్, శాఖ మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 1** మల్లంపల్లిబుధవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం పది లక్షల రూపాయల నిధులతో గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి, సి ఆర్ ఆర్ 72.50 లక్షల రూపాల నిధులతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఉపాధి హామీ పథకం 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీనగర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., శ్రీనగర్ సర్పంచ్ మల్లేష్ యాదవ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని మల్లంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని మంత్రి సీతక్క అన్నారు.ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడగానే మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటించి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని హర్షం వ్యక్తం చేశారు.నూతన మల్లంపల్లి మండల కేంద్రం లో మండల సమైక్య భవనాలు రెండు నిర్మిస్తున్నామని, పరిపాలన సౌలభ్యం కోసం ఎంపీడీఓ, ఎంఆర్ఓ ఆఫీసులను ఒకే చోట మండల సముదాయ భవనం నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.గ్రామంలోని అంగడి స్థలాన్ని మాస్టర్ ప్లాన్ తో ప్రజల అవసరాల కోసం అభివృద్ధి చేస్తామని, త్వరలోనే పోలీస్ స్టేషన్ మరియు అవసరమైన సిబ్బందిని కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించేలా గ్రామసభల ద్వారా దరఖాస్తులను తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా సంఘంలోని సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ. 5 లక్షలు రూపాయలు అందించే విధంగా 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.'అక్షరమాల' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 7 లక్షల మంది మహిళలు చదువుకోవడం గర్వకారణమని, ములుగు జిల్లా నుంచి పరీక్ష రాసిన మహిళలను అభినందించారు. ఈ నెల 14న ఫలితాలు రాగానే ఉత్తీర్ణులైన వారిని సత్కరించి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా 18 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు.సిఆర్ఆర్, ఎంఆర్ నిధులతో జిల్లాలో 60 నుండి 70 శాతం మేర రోడ్ల పనులు పూర్తయ్యాయని, జిల్లాలో 40 వీఓ భవనాలు, కొత్తగా మంజూరు అయినా గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో నీటి వనరుల వినియోగం కోసం వాగులపై చెక్ డాం నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ, శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ సునీత, మండల ప్రత్యేక అధికారి కృపాకర్, సర్పంచ్ శ్యామ్ రావు, యం పి ఓ, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ

## సిఐటియు నిరసనలు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ అమలును వ్యతిరేకిస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం మందమర్రి ఏరియాలోని అన్ని గనులపై నల్ల బ్యాడ్జీ, నల్లజెండాలతో ప్లకార్డులతో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేకే- 5 గనిపై బ్రాంచ్ అధ్యక్షులు ఎస్. వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడుల అమలతో కార్మికులకు,కార్మిక సంఘాలకు ఎటువంటి చట్టపరమైన హక్కులు లేకుండా పోతాయని దీన్ని అన్ని కార్మిక సంఘాలు కార్మికులు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని అవసరమైతే ఢిల్లీలోని రైతుల స్ఫూర్తితో నిరవధిక సమ్మె చేయడానికి అయినా కార్మికులందరూ సిద్ధంగా ఉండాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేసిన ఇప్పటివరకు లేబర్ కోడ్ లను అమలు చేయమని చెప్పడానికి వెనుకడుగు వేస్తున్నారని,మరోవైపు కేంద్రంలో లేబర్ కోడులను వ్యతిరేకిస్తున్నామని చెబుతూ ద్వంద్వ వైఖరి విధానాన్ని అవలంబిస్తున్నారని దీనిపై ఐ ఎన్ టి యు సి నాయకులు వారి ప్రభుత్వం చేత లేబర్ కోడలను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించేలా చూడాలన్నారు.కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడులను అమలు చేస్తుంటే కొన్ని కార్మిక సంఘాలు దానిపై మాట్లాడడానికి సైతం వెనుకడుగు వేస్తున్న విధానాలు సరైనది కావన్నారు.ఈ కార్యక్రమంలో గని పిట్ సెక్రటరీ ఆదర్శ్,మైనింగ్ ఇంచార్జ్ బండారి తిరుపతి,దొండ నవీన్,రాజు, సీనియర్ నాయకులు అలవాల సంజీవ్, కాసిపేట 2 గని పై డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్,బుద్ధ సురేష్,ధనిశెట్టి సురేష్,వర్క్ షాపులో భేతి భరత్, సివిల్ డిపార్ట్మెంట్ లో బి.కుమార స్వామి కాసిపేట 1వ,గనిపై నాగవల్లి శ్రీధర్ దెబ్బటి శ్రీనివాస్, నామాని సురేష్,శాంతిఖని గనిపై రేగుల శ్రీనివాస్,జడల ప్రవీణ్ లు గని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మర్పల్లి టీం తో కలిసి వధూవరులను ఆశీర్వదించిన పట్లూర్ మాజీ సర్పంచ్

## ఇందిరా అశోక్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్1 (ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండల టీం తో కల్ కూడామాజీ ఎంపిటిసి శ్రీవిద్య వెంకటేష్ కుటుంబం లో పెళ్లి కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్పల్లి టీం మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ మూడుముళ్ల బంధం ఏడు అడుగుల అనుబంధం నిండు నూరేళ్లు హ్యాపీ జర్నీ చేయాలని దేవుడు నూతన వధూవరులను ఆశీర్వదించాలని పట్లూరు మాజీ సర్పంచ్ దేవరదశి ఇంద్ర అశోక్ తెలిపారు

# మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం

## హాజరైన జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్




**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ -01** వేములవాడ మున్సిపల్ పరిధిలో ఉన్న పారిశుద్ధ పనులు నీటి సరఫరా ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని బుధవారం రోజున నిర్వహించిన బడ్జెట్ సమావేశాన్ని కౌన్సిల్ హాల్లో కలెక్టర్ గరీమ అగ్రవాల్ నేతృతంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ప్రతిపాదించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణ ప్రజలకు పారిశుద్ధ్య పనులు అలాగే నీటి సరఫరా అనేది ప్రతినిత్యం కొనసాగుతూ ఉండాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ని ఆదేశించారు. ఈ బడ్జెట్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు కరెంటు బిల్లులు రుణాల చెల్లింపులు పారిశుద్ధ పనులకు చెందిన గ్రూప్ ఇతర ఖర్చులు ఉంటాయని 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని నర్సరీల నిర్వహణ మొక్కల పెంపకం సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. అలాగే మున్సిపల్ మొత్తం బడ్జెట్లో వన్ బై థర్డ్ శాతం విలీన గ్రామాలు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఉపయోగించి వారి అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ కు రావలసిన బకాయి పన్నులు 100 శాతం చేయాలని నిబంధన ప్రకారం 15 ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న నీటి పన్ను ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పట్టణంలో ఉన్న అన్ని షాపులు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు పారిశుద్ధ పనులకు వస్తే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వచ్చేలా ప్రతి ఇంటికి అవగాహన కార్యక్రమం కల్పించేలా చూడాలని తడి చెత్తను ఎరుగ చేసి విక్రయించాలని పొడి చెత్తను విక్రయిస్తే బల్దియా ద్వారా ఆదాయం వస్తుందని వైకుంఠ ధామాలు పబ్లిక్ టాయిలెట్స్ పక్కగా ఉండాలని, గుడి చెరువు బండ్లు పార్కు ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నాంపల్లి గుట్టపై ఎయిర్ఫోర్స్ యుద్ధ విమానంచేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఈ బడ్జెట్లో అంచనా ఆదాయం 17.68 కోట్లు గ్రాంట్ల నుండి వచ్చే అంశాలు ఆదాయం 9 కోట్లు, మొత్తం అంచనా ఆదాయం 26.68 కోట్లు అంచనా వ్యాయం గ్రాండ్లతో సహా 26.05 కోట్లు మిగులు విలువ 0.60 కోట్లు గా ఉన్నాయని వారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నారా శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తహసిల్దార్ జయంత్ కుమార్, కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు



# రోగులకు సేవ చేయడం మా అదృష్టం

## ఆపదలో ఉన్నామంటే ఎక్కడికైనా వెళ్తాం

## 108 ఈఎంటి శివలింగంప్రసాద్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 1** ఏటూరు నాగారం రాష్ట్ర అత్యవసర 108 సేవల విభాగం ఈఏంఆర్ఐ జీవీకే సంస్థలో 6 సంవత్సరాల నుండి విధులు నిర్వర్తిస్తున్నారు. ఎమర్జెన్సీ సేవల్లో అప్రమత్తతో 108 కి సమాచారం అందిన క్షణం నుండి ,బాధితుని పరిస్థితిని పరీక్షించి కావలసిన ప్రధమ చికిత్స అందించి ప్రాణవాయువు అందించి ప్రాణాలు కాపాడటమే అత్యవసర సేవల విధి.ప్రతి రోజు ఏజెన్సీ మారుమూల సరైన రోడ్డు రవాణా మార్గం, లేక అంబులెన్స్ కూడా వెళ్లలేని ప్రదేశాలకు వెళ్లి కూడా ఎంతో మందికి ప్రధమ చికిత్స అందించడమే కాకుండా ఆసుపత్రులకు దూరంగా ఉండే గోత్తి కోయ పేద ప్రజలకు సుఖ ప్రసవాలు చెయ్యడం,జ్వరం,మూర్ఛ,పాము కాటు,శ్వాస వ్యాధులు,ఎన్నో రకాల ప్రమాదాలకు ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కాపాడటమే బాధ్యతగా ఈ సేవల్లో ఆనందాన్ని పొందుతున్నాము. గోల్డెన్ హవర్ అంటే.గోల్డెన్ హవర్ అనేది 108 కి సమాచారం అందించిన వ్యక్తికి అంబులెన్స్ లో ఎక్కేవరకు ఉండే టెన్షన్ అందులో ఉండే సిబ్బంది అందించిన ప్రతి ప్రథమ చికిత్స కావచ్చు,ఆక్సిజన్ ,గడ్డి మందు,పాము కాటు ,రోడ్డు ప్రమాదంలో తల పగలడం,రక్త స్రావం అవడం,గర్భిణీ స్త్రీలకు ప్రసవం చెయ్యడం,మూర్ఛ వ్యాధులు,ఇలాంటి బాధితులకు అందించే అత్యవసర సేవలు వలన నిలిచే ప్రాణం గోల్డెన్ హవర్ బాధితులకు భరోసా నన్ను బ్రతికిస్తారని,కేవలం బాధితునికే కాదు అతని మీద ఆధారపడి ఉన్న కుటుంబానికి కూడా అంబులెన్స్ సేవలు అంటే భరోసా. ఎలాంటి అత్యవసర సేవలనైనా ఎదుర్కొనే ధైర్యం అంబులెన్స్ సిబ్బంది ఉందిఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమారు. మాట్లాడుతూములుగు జిల్లాలో 108,102 అత్యవసర సేవలు ములుగు జిల్లా వ్యాప్తంగా 14 108 అంబులెన్స్ లు ఉన్నాయని,ప్రతి గిరిజన మారుమూల ప్రదేశాల్లు సైతం వెళ్లి మా సిబ్బంది రాత్రింబవళ్లు సేవలు అందిస్తున్నారు,అందులో ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు,పాము కాటు,మూర్ఛ ,శ్వాస ఇలాంటి ఎమర్జెన్సీ సేవలు అందించడంలో ముందుంటున్నారు.108 కి సమాచారం అందించిన వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకొని చికిత్స అందించి కావలసిన ట్రీట్మెంట్ చేసి మెరుగైన సేవలకోసం మండల,జిల్లా ఆ పై ఆసుపత్రులకు తరలిస్తున్నారు.24 గంటలు అప్రమత్తతతో ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# ఇంధన ధరలు పెంచే ప్రసక్తే లేదు: కేంద్రం

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో కేంద్రం స్పందిస్తూ.. 'ఇంధన ధరలు పెంచే ప్రసక్తే లేద'ని స్పష్టం చేసింది. దేశంలో చమురు నిల్వలు సరిపడా ఉన్నాయని పెట్రోలియం శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు."దేశంలో చమురు, గ్యాస్ నిల్వలు రెండు నెలలకు సరిపడా ఉన్నాయి. రాబోయే రోజుల్లో కొరత ఏర్పడుతుందనే ఆందోళనతో అధికంగా కొనాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఎల్పీజీ(ఒఖఉ) నిల్వలు కూడా సరిపడా ఉన్నాయి. ఒక వేళ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే తీసుకోవాల్సిన చర్యలపై కేంద్రం యోచిస్తోంది. రిఫైనరీలు గరిష్ఠ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. రెండు నెలల క్రితం బ్యారెల్కు 70 డాలర్ల దగ్గర ట్రేడ్ అయిన బ్రెంట్ క్రూడ్, ఈ రోజు 100 డాలర్ల మార్కును దాటింది. 2022 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు డీజిల్, పెట్రోలు ధరలను పెంచలేదు. వినియోగదారులపై భారం తగ్గించేందుకు ఎక్సైజ్ డ్యూటీ తగ్గించాం" అని పేర్కొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com